**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:256 | శుక్రవారం ఏప్రిల్ 17, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# మహిళా రిజర్వేషన్లను వ్యతిరేకిస్తే మూల్యం తప్పదు: లోక్‌సభలో మోదీ





- హక్కు మాత్రమే, గిఫ్ట్ కాదు: చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడం అనేది వారికి ఇచ్చే బహుమతి కాదని, అది వారి హక్కు అని ప్రధాని స్పష్టం చేశారు.
- వికసిత్ భారత్‌లో పాత్ర: దేశాభివృద్ధి అంటే కేవలం మౌలిక సదుపాయాలు మాత్రమే కాదని, మహిళల స్వావలంబన కూడా ఉంటేనే అది సంపూర్ణ 'వికసిత్ భారత్' అవుతుందని పేర్కొన్నారు.
- రాజకీయ మనుగడ: మహిళా రిజర్వేషన్లను వ్యతిరేకించే పార్టీలకు భవిష్యత్తులో మనుగడ ఉండదని, వారిని మహిళలు క్షమించరని విపక్షాలను హెచ్చరించారు.
- డీలిమిటేషన్‌పై భరోసా: నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) వల్ల దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి అన్యాయం జరగదని, ఉత్తర-దక్షిణ అనే భేదభావం తమకు లేదని హామీ ఇచ్చారు.
- క్రెడిట్ అక్కర్లేదు: ఈ బిల్లు విషయంలో తనకు ఎలాంటి పేరు ప్రతిష్టలు అవసరం లేదని, విపక్షాలే ఆ క్రెడిట్ తీసుకోవచ్చని.. కానీ బిల్లు ఆమోదానికి సహకరించాలని కోరారు.



: మహిళా రిజర్వేషన్లను తీసుకురావడంలో ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదని ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పష్టం చేశారు. డీలిమిటేషన్ వల్ల ఏ రాష్ట్రానికీ అన్యాయం జరగదని పేర్కొన్నారు . చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లకు తుది రూపం ఇచ్చేందుకు, డీలిమిటేషన్ ద్వారా నియోజకవర్గాలను పెంచేందుకు, పునర్విభజించేందుకు ఉద్దేశించిన 3 కీలక బిల్లులను కేంద్రం నేడు లోక్‌సభలో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. వీటిపై చర్చలో భాగంగా ప్రధాని మోదీ సభలో ప్రసంగించారు. మహిళా రిజర్వేషన్ల ను వ్యతిరేకించే వారు మూల్యం చెల్లించుకోక తప్పదంటూ విపక్షాలను హెచ్చరించారు.

**గిఫ్ట్ కాదు.. ఇది హక్కు**

"దేశ పార్లమెంట్ చరిత్రలో ఈ రోజును మర్చిపోలేం. మహిళా రిజర్వేషన్ గొప్ప బిల్లు. ఈ చారిత్రక సమయంలో పాలు పంచుకోవడం నా అదృష్టం. ఈ బిల్లులతో దేశానికి సరికొత్త దశ, దిశను ఇస్తున్నాం. వికసిత్ భారత్ అంటే రోడ్లు, రైళ్లు, మౌలిక సదుపాయాలు మాత్రమే కాదు. మహిళల స్వావలంబన కూడా ఉంటేనే అది సంపూర్ణ వికసిత్ భారత్ అవుతుంది. పేజీ 2లో ▶



దేశంలో చరిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం చుట్టేందుకు నేడు పార్లమెంట్ ప్రత్యేకంగా సమావేశమైంది. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లకు తుది రూపం ఇచ్చేందుకు, డీలిమిటేషన్ ద్వారా నియోజకవర్గాలను పెంచేందుకు, పునర్విభజించేందుకు కేంద్ర ప్రభుత్వం 3 బిల్లులను లోక్‌సభ ముందుకు తీసుకొచ్చింది. ఉదయం 11 గంటలకు లోక్‌సభ ప్రారంభమైన తర్వాత.. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్, హోంమంత్రి అమిత్ షా వీటిని ప్రతిపాదించారు. అనంతరం వీటిని సభలో ప్రవేశపెట్టేందుకు చర్చ చేపట్టారు. ఈ బిల్లులను వ్యతిరేకించిన విపక్షాలు.. డివిజన్ ఓటింగ్‌కు పట్టుబట్టాయి. అందుకు స్పీకర్ ఓం బిర్లా సమ్మతించారు. డివిజన్ ఓటింగ్ నిర్వహించగా.. బిల్లును ప్రవేశపెట్టేందుకు మద్దతుగా 251 ఓట్లు పోలయ్యాయి. 185 మంది దీనికి వ్యతిరేకంగా ఓటేశారు. మెజార్టీ సాధించిన అనంతరం మధ్యాహ్నం 12 గంటల సమయంలో కేంద్రం ఈ మూడు బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టింది. డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు చేసే బిల్లు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నియోజకవర్గాల పునర్విభజనకు అవకాశం కల్పించే బిల్లులను ఒకేసారి పరిశీలించి, ఆమోదించేలా లోక్‌సభ నిబంధన 66లోని ప్రొవైజోను సస్పెండు చేసి అనుమతించాలని కోరుతూ కేంద్ర మంత్రి మేఘ్‌వాల్ తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ బిల్లులు రాజ్యాంగ సవరణ బిల్లుతో ముడిపడి ఉన్నందున అనుమతించాలని అందులో కోరారు. ఈ బిల్లులపై చర్చకు స్పీకర్ ఓం బిర్లా అనుమతించారు. పేజీ 2లో ▶

## అలాగైతే రాష్ట్రం ఏర్పాటుకు భాజపా ఎందుకు మద్దతిచ్చింది?: హరీశ్‌రావు



హైదరాబాద్: తెలంగాణ ఏర్పాటును ఇండియా–పాకిస్థాన్ విభజనతో పోల్చిన భాజపా ఎంపీ తేజస్వి సూర్య వ్యాఖ్యలను మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ ప్రజలను అవమానించారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన ఇండియా–పాక్ విభజన లాంటిదైతే భాజపా ఎందుకు మద్దతు తెలిపిందని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలకు తేజస్వి సూర్య క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు."తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం దశాబ్దాల పోరాట ప్రతిఫలం. వేలాది విద్యార్థులు, యువత, ఉద్యోగులు, ప్రజల త్యాగాల ఫలితం. మహోన్నత ఉద్యమాన్ని విద్వేషపూరిత విభజనతో పోల్చడం అవమానించడమే. తేజస్వి వ్యాఖ్యలపై భాజపా అధిష్ఠానం వైఖరి ఏంటో చెప్పాలి. ప్రధాని కూడా ఎన్నోసార్లు తెలంగాణ ఏర్పాటుపై విషం చిమ్మారు. భాజపా, కాంగ్రెస్ ఎంపీలు గుడ్లప్పగించి చూడటం

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

### ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో దేశంలోనే అగ్రగామి



ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా మేడిన్ తెలంగాణ' మార్క్

అమెరికా పెట్టుబడిదారులకు తెలయి చేయండి

అమెరికన్ నేషనల్ వార్ కాలేజీఇ బృందంతో మంత్రి శ్రీధర్ బాబు



2లో

## ఈ నెల 25 నుంచి 27 వరకు తిరుమలలో శ్రీపద్మావతి పరిణయోత్సవాలు

తేదీలు: ఏప్రిల్ 25 నుండి 27 వరకు మూడు రోజుల పాటు ఈ వేడుకలు జరగనున్నాయి.
వేదిక: తిరుమల నారాయణగిరి ఉద్యానవనాల్లోని పరిణయోత్సవ మండపంలో ఈ ఉత్సవాలను నిర్వహిస్తారు.



2లో..

## కర్నూలు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం.. 8 మంది మృతి, 13 మందికి గాయాలు



2లో..

## తెలంగాణ ఏర్పాటును కించపరిచిన ఆ ఎంపీని బర్తరఫ్ చేయాలి: పొన్నం




2లో..

- తెలంగాణ అస్తిత్వం: ఎన్నో ఆత్మత్యాగాలు చేసి, ప్రజాస్వామిక పద్ధతిలో తెలంగాణను సాధించుకున్నామని మంత్రి గుర్తుచేశారు.
- తేజస్వి సూర్యపై ఆగ్రహం: తెలంగాణ ఏర్పాటును ఇండియా-పాకిస్థాన్ విభజనతో పోల్చిన బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఇది రాష్ట్ర అస్తిత్వాన్ని కించపరచడమేనని మండిపడ్డారు.
- బర్తరఫ్‌కు డిమాండ్: తెలంగాణను అవమానించిన ఆ ఎంపీని వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ లోక్‌సభ స్పీకర్‌కు లేఖ రాస్తున్నట్లు వెల్లడించారు.

## మత్స్యకారులను రెచ్చగొట్టేలా జగన్ తీరు: కొల్లు రవీంద్ర



నెల్లూరు: జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ విషయంలో మత్స్యకారులను రెచ్చగొట్టేలా వైకాపా అధినేత జగన్ వ్యవహరిస్తున్నారని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. నెల్లూరు పర్యటనలో అడుగడుగునా.. ప్రాంతీయ విభేదాలు సృష్టించేలా మాట్లాడారని మండిపడ్డారు. గత వైకాపా ప్రభుత్వ నిర్వాకం వల్లే.. తమిళనాడు బోట్లు ఏపీ జలాల్లోకి వస్తున్నాయన్నారు. జూన్ నాటికి స్పీడ్ బోట్లతో తమిళనాడు బోట్లను కంట్రోల్ చేసి, మత్స్యకారులకు ఇబ్బంది లేకుండా చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

## శ్రీవారి క్షేత్రంలో అధికారుల మౌనరాగం




2లో

## రోడ్డు భద్రత నియమాలతో సురక్షిత ప్రయాణం : ఎస్ఐ సురేష్.



**జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 16.**

వాహనాలకు పెండింగ్ చాలానాలను చెల్లించాలని ఈ బయ్యారం ఎస్ఐ సురేష్ సూచించారు. గురువారం పినపాక మండలం ,సీతారాంపురం గ్రామం వద్ద ఎస్ఐ ఆదేశాలతో పోలీస్ సిబ్బంది వాహన తనిఖీలు చేపట్టి పెండింగ్ చలానాలను ఆన్లైన్ ద్వారా పరిశీలన చేస్తున్నారు. పెండింగ్ చలనాలు ఉంటే వెంటనే చెల్లించాలని ఈ సందర్భంగా వాహనదారులకు అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరి అని, వాహన ధ్రువ పత్రాలు కచ్చితంగా కలిగి ఉండాలని, రోడ్డు భద్రతా నియమాలను ప్రతి వాహనదారుడు పాటించాలని ఇవి ప్రమాదాలను తగ్గించి ప్రాణాలను కాపాడతాయని, వాహన వేద పరిమితిని అదుపులో ఉంచుకోవడం మొబైల్ ఫోన్ ఉపయోగించుకుంటూ ప్రయాణం చేయవద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ లక్ష్మయ్య, సుభాష్, భద్రం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు కూలిన పూరి గుడిసె.....

### - ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని మూడు గంటల పాటు గుడిసెలో ముగ్గురు వ్యక్తులు....



**కొల్చారం, ఏప్రిల్ 16( జనసముద్రం న్యూస్):-**

ప్రమాదవశాత్తు పూడి గుడిసె కూలిపోవడంతో గుడిసెలో ఉన్న ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని మూడు గంటల పాటు బిక్కు బుక్కుమంటు గడిపిన సంఘటన బుధవారం సాయంత్రం కొల్చారం మండలం రంగంపేట లో జరిగింది. గ్రామానికి చెందిన ఆరేటి రాములు కు చెందిన పూరిగుడిసె బుధవారం సాయంత్రం ఒక్కసారిగా వచ్చిన కోతులు మంద గుడిసెపై దూకడంతో పూరి గుడిసె కర్రలు విరిగిపోయి కూలిపోయింది. విద్యుత్ వైర్లు తగిలి గుడిసెపై ఉన్న రేకులకు అనడంతో విద్యుత్ షాక్ వచ్చింది. గుడిసెలో నుండి బయటకు వచ్చే మార్గం లేకపోవడంతో సుమారు మూడు గంటల పాటు గుడిసెలో ఉన్న రాములు భార్య అమృత, అతని కుమారుడు రవి, మనుమరాలు బిక్కు బిక్కు మంటూ గడిపారు. ఈ విషయాన్ని ఫోన్ ద్వారా సంగారెడ్డి లో ఉన్న తమ కుమారుడికి సమాచారం ఇవ్వడంతో అతను గ్రామస్తులకు ఫోన్ చేసి కరెంటు తీసివేయించాడు. అప్పుడు గుడిసెనుండి ఒక్కొక్కరుగా బయటకు వచ్చారు. పూరి గుడిసె కూలిపోవడంతో గుడిసెలో సామాగ్రి బయటకు తీసే మార్గం లేక రాత్రి ఆరుబయటే వస్తువులతో రాములు కుటుంబ సభ్యులు నిద్రించారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి బాదిత కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గొంద కృష్ణ, వార్డు సభ్యుల వెంకట్ గౌడ్ తెలిపారు.

## ఈ నెల 25 నుంచి 27 వరకు తిరుమలలో శ్రీపద్మావతి పరిణయోత్సవాలు

మొదటిపేజీ తరువాయి

తిరుమల: శ్రీ పద్మావతి శ్రీనివాసుల పరిణయోత్సవాలు ఏప్రిల్ 25 నుంచి 27 తేదీ వరకు తిరుమలలో ఘనంగా జరగనున్నాయి. నారాయణగిరి ఉద్యానవనాల్లోని పరిణయోత్సవ మండపంలో ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ ఉత్సవాల్లో తొలిరోజు శ్రీమలయప్పస్వామివారు గజవాహనం, రెండోరోజు అశ్వవాహనం, చివరిరోజు గరుడ వాహనంపై విహరించనున్నారు.మరోపక్క ఉభయ నాంచారులు ప్రత్యేక పల్లకీలలో పరిణయోత్సవ మండపానికి వేంచేపు చేస్తారు. ఆ తరువాత కల్యాణ మహోత్సవం నిర్వహిస్తారు. శ్రీ పద్మావతి పరిణయోత్సవాల నేపథ్యంలో ఏప్రిల్ 25 నుంచి 27వ తేదీ వరకు ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలను తితిదే రద్దు చేసింది.

## కర్నూలు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం.. 8 మంది మృతి, 13 మందికి గాయాలు

మొదటిపేజీ తరువాయి

ఎమ్మిగనూరు: కర్నూలు జిల్లాలో గురువారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మంత్రాలయం మండలం చిలకలడోన వద్ద బొలెరో వాహనం-రెడీమిక్స్ లారీ ఢీకొన్నాయి. ఈ ఘటనలో 8 మంది మృతిచెందగా.. 13 మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఎమ్మిగనూరులోని ఆస్పత్రికి తరలించారు. ఘటనాస్థలంలోనే ఐదుగురు మృతిచెందగా.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ముగ్గురు చనిపోయారు. మృతుల్లో ఐదుగురు మహిళలు, బాలిక ఉన్నారు. కర్ణాటకలోని చిక్‌మంగళూరుకు చెందిన భక్తులు మంత్రాలయంలోని శ్రీరాఘవేంద్రస్వామి దర్శనానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతులు కుమార్ (60), దీపిక వీణ (35), సునీల్ (40), బెల్లి (3), పుట్టమ్మ (60), మీనాక్షి (50), తాయమ్మ (60), లోలాక్షిగా గుర్తించారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

**మృతులకు ఉపరాష్ట్రపతి, ప్రధాని మోదీ సంతాపం**

రోడ్డు ప్రమాదంపై ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, ప్రధాని మోదీ స్పందించారు. మృతులకు సంతాపం తెలిపారు. ఈ ఘటన తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రధాని మోదీ రూ.2 లక్షలు చొప్పున పరిహారం ప్రకటించారు.

**సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి**

ఈ రోడ్డు ప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందడంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన పట్ల విచారణ వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ప్రమాదంపై ఏపీ మంత్రులు భరత్, జనార్దన్‌రెడ్డి విచారం వ్యక్తం చేశారు.

## తెలంగాణ ఏర్పాటును కించపరిచిన ఆ ఎంపీని బర్తరఫ్ చేయాలి: పొన్నం

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ఆత్మ త్యాగాలు చేసి, ప్రజాస్వామికంగా తెలంగాణ సాధించుకున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే రాష్ట్ర భాజపా నేతలు మౌనంగా కూర్చున్నారని మండిపడ్డారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. “తెలంగాణ ఏర్పాటును అవమానించేలా భాజపా ఎంపీ తేజస్వి సూర్య మాట్లాడారు. ఆయన అవమానిస్తుంటే కిషన్‌రెడ్డి స్పందించకపోవడం బాధాకరం. తెలంగాణను అవమానించిన వారికి ప్రజలు బుద్ధి చెప్పాలి. తెలంగాణ ఏర్పాటును ఇండియా-పాక్ విభజనతో పోల్చిన ఎంపీని బర్తరఫ్ చేయాలి. ఈ మేరకు లోక్‌సభ స్పీకర్‌కు లేఖ రాస్తున్నా. 2001లో మూడు రాష్ట్రాలు ఇచ్చిన భాజపా.. తెలంగాణ ఎందుకు ఇవ్వలేదు?” అని పొన్నం ప్రశ్నించారు.

## మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్..

మొదటిపేజీ తరువాయి

శుక్రవారం (ఏప్రిల్ 17) సాయంత్రం 4 గంటలకు వీటిపై ఓటింగ్ నిర్వహించనున్నట్లు సభాపతి తెలిపారు.

జనాభా లెక్కైతే 11 రాష్ట్రాలకు లబ్ధి

ఈ మూడింటిలో లోక్‌సభ సీట్లను 550 నుంచి గరిష్ఠంగా 850కి పెంచడంతోపాటు 2011 జనాభా లెక్కల ప్రకారమే దేశంలో డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టే 131వ రాజ్యాంగ సవరణ బిల్లు, లోక్‌సభ- అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనకు అవసరమైన డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటుకు సంబంధించిన మరో బిల్లు ఉన్నాయి. వీటిని కేంద్రమంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ ప్రవేశపెట్టారు. ఇక, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నియోజకవర్గాల పునర్విభజనకు అవకాశం కల్పించే ఇంకో బిల్లును హోంమంత్రి అమిత్ షా సభ ముందు ఉంచారు. వీటిపై లోక్‌సభలో సుదీర్ఘంగా చర్చించనున్నారు. ప్రధాని మోదీ ఈ సాయంత్రం లోక్‌సభలో ప్రసంగిస్తారు.ఇందులో ఒకటి రాజ్యాంగ సవరణ బిల్లు. మిగతా రెండూ చట్టపరమైన బిల్లులు. రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే మూడింట రెండొంతుల మెజారిటీ కావాలి.

## మహిళా రిజర్వేషన్లను వ్యతిరేకిస్తే మూల్యం తప్పదు: లోక్‌సభలో మోదీ

మొదటిపేజీ తరువాయి

దేశ రాజకీయాల్లో, వికసిత్ భారత్ సాధనలో మహిళల పాత్ర కీలకం. మహిళలకు అవకాశమిస్తే దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారు. రాజకీయాల్లో తమ శక్తిని చాటేందుకు మహిళలు సిద్ధంగా ఉన్నారు. ఎవరికైనా అవకాశమిస్తేనే కదా.. వారి సామర్థ్యం తెలుస్తుంది. రాజకీయాల్లో సామర్థ్యం, అనుభవం ఉన్న మహిళలు పుష్కలంగా ఉన్నారు. దేశ ప్రగతిలో మహిళలకూ భాగస్వామ్యం కల్పించాల్సిందే. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు.. మహిళలకు మనం ఇస్తున్న కానుక కాదు. అది వారి హక్కు” అని మోదీ వ్యాఖ్యానించారు.

**ఆ పార్టీలకే మనుగడ..**

“మహిళా రిజర్వేషన్ల కోసం 30 ఏళ్ల పాటు ప్రయత్నాలు జరిగినా గతంలో ఇది సాకారం కాలేదు. 2024 ఎన్నికల్లో వీటిని అమలు చేద్దామని మేం ప్రయత్నించినా సాధ్యం కాలేదు. 2029 ఎన్నికల్లోనూ రిజర్వేషన్లు ఇవ్వకపోతే మహిళలకు అన్యాయం చేసినట్లే. ఈ బిల్లును తేవడంలో ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదు. ఇది రాజకీయ పార్టీల కోసం తెచ్చింది కాదు. మహిళా రిజర్వేషన్లను వ్యతిరేకించే వారిని మహిళలు క్షమించరు. బిల్లును వ్యతిరేకించే పార్టీలకు, నేతలకు మహిళలు బుద్ధి చెబుతారు. సమయం చూసి దెబ్బకొడుతారు. మహిళా బిల్లులకు మద్దతిచ్చే పార్టీలకే మనుగడ ఉంటుంది” అని విపక్షాలకు ప్రధాని చురకలంటించారు.

**దక్షిణాదికి ఎలాంటి నష్టం లేదు..**

“ఈ బిల్లును తీసుకురాగానే కొందరు విభజన రాజకీయాలు చేస్తున్నారు. ఉత్తరాది, దక్షిణాది అంటూ మాట్లాడుతున్నారు. అలాంటి వారిని ప్రజలు ఇప్పటికే దూరం పెట్టారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం జరగదు. చిన్న రాష్ట్రం, పెద్ద రాష్ట్రం, ఉత్తరాది, దక్షిణాది అనే భేదభావం మాకు లేదు. ఏ ప్రాంతానికీ అన్యాయం జరగదని హామీ ఇస్తున్నాం” అని మోదీ స్పష్టం చేశారు.

**నాకు క్రెడిట్ వద్దు.. మీరే తీసుకోండి**

“ఈ బిల్లుతో దేశంలోని మహిళలకు వారి హక్కులను కల్పిస్తున్నాం. ఈ బిల్లుపై క్రెడిట్ నాకు అవసరం లేదు. మీరే (విపక్షాలను ఉద్దేశిస్తూ) తీసుకోండి.. మహిళా బిల్లుపై అన్ని పార్టీల నేతల ఫొటోలూ వేసుకోండి. ఈ బిల్లును అడ్డుకోకుండా సహకరించి మీ గొప్పతనం చాటుకోండి. మహిళా రిజర్వేషన్ల సవరణ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదిద్దాం” అని మోదీ విపక్షాలను కోరారు.

## తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి



మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని అమెరికా పారిశ్రామికవేత్తలను మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు. డ్రోన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో భారీ అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అమెరికా 'నేషనల్ వార్ కాలేజ్' బృందంతో గురువారం మంత్రి సమావేశమయ్యారు.యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో స్కిల్డ్ వర్క్ ఫోర్స్ సిద్ధంగా ఉందని.. 15 నుంచి 30 రోజుల్లోనే అన్ని అనుమతులు లభించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. అమెరికాతో దీర్ఘకాలిక వ్యూహాత్మక భాగస్వామ్యానికి తెలంగాణ సిద్ధంగా ఉందని తెలిపారు. టెక్నాలజీ, రీసెర్చ్, మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో సహకారాన్ని మరింత పెంచాలని మంత్రి శ్రీధర్ బాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ఏరోస్పేస్ రంగం ఏటా సగటున 30 శాతం వృద్ధి నమోదు చేస్తోంది. ఎగుమతుల్లో 103 శాతం సీఏజీఆర్‌తో తెలంగాణ దూసుకుపోతోంది. రాకెట్ల నుంచి శాటిలైట్ల వరకు అన్ని ఉత్పత్తులపై 'మేడ్ ఇన్ తెలంగాణ' ముద్ర పడుతోంది. ప్రపంచ దిగ్గజ కంపెనీలు ఇప్పటికే తెలంగాణలో తమ కార్యకలాపాలు విస్తరించాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 1500కి పైగా ఎంఎస్ఎంఈలతో తెలంగాణ గ్లోబల్ బ్రాండ్‌గా ఎదుగుతోంది. 'కాస్ట్ ఎఫెక్టివ్ ఏరోస్పేస్ సిటీ'గా హైదరాబాద్ టాప్ స్థానంలో నిలిచింది. వరుసగా ఐదు సార్లు 'బెస్ట్ స్టేట్ ఫర్ ఏరోస్పేస్' అవార్డును అందుకోవడం తెలంగాణ సాధించిన మరో విజయం.

ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా దూసుకెళ్తున్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా అమెరికా పారిశ్రామికవేత్తల్ని ప్రోత్సహించాలని, ఆ దేశ ఉన్నతస్థాయి ప్రతినిధి బృందాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. డ్రోన్లు, కౌంటర్ డ్రోన్ సిస్టమ్స్, ఏరోస్పేస్ కాంపోనెంట్స్, డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్, సైబర్ సెక్యూరిటీ, స్పేస్ టెక్నాలజీ, ఏఐ ఇన్ డిఫెన్స్, శాటిలైట్స్ సిస్టమ్స్ అండ్ అడ్వాన్స్డ్ కమ్యూనికేషన్స్ లో రాష్ట్రాన్ని గ్లోబల్ లీడర్ గా తీర్చిదిద్దేలా తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందన్నారు. ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో తెలంగాణలో ఉన్న అవకాశాలు, ఇక్కడి అనుకూలతలు, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పాలసీలు మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా వివరించారు. రాకెట్ల తయారీ నుంచి అత్యాధునిక డ్రోన్ల వరకు, యుద్ధ విమానాల విడిభాగాల నుంచి శాటిలైట్ల వరకు... అన్నింటిలోనూ 'మేడిన్ తెలంగాణ' మార్క్ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తోందన్నారు. ఈ రంగంలో తెలంగాణ ఏటా 30 శాతానికి పైగా వృద్ధిని రేటును నమోదు చేస్తోందన్నారు. అలాగే... 2024-26 మధ్య కాలంలో ఎగుమతుల్లో 103 శాతం కాంపౌండ్ యాన్యువల్ గ్రోత్ రేట్(సీఏజీఆర్) నమోదయ్యిందన్నారు. లాక్హీడ్ మార్టిన్, బోయింగ్, సాఫ్రాన్, ఎయిర్ బస్, డస్సాల్ట్ ఏవియేషన్ తదితర ప్రపంచ దిగ్గజ ఏరోస్పేస్ కంపెనీలతో డీఆర్డీవో, భెల్, మిధాని, బీడీఎల్,ఆర్ సీఐ, హాల్ తదితర కేంద్ర రంగ ప్రభుత్వ సంస్థలు ఇక్కడ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయన్నారు. ఇవీ కాకుండా... ప్రిసిషన్ ఇంజనీరింగ్, డ్రోన్లు, డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 1,500 కంటే ఎక్కువ ఎంఎస్ఎంఈలు 'తెలంగాణ బ్రాండ్'ను విశ్వవ్యాప్తం చేస్తున్నాయన్నారు.÷నాన్షియల్ టైమ్స్ ఎఫ్ డీఏ ర్యాంకింగ్స్ ప్రకారం, ప్రపంచంలోనే అత్యంత 'కాస్ట్ ఎఫెక్టివ్ ఏరోస్పేస్ సిటీ'గా హైదరాబాద్ మొదటి స్థానంలో నిలిచిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వరుసగా ఐదుసార్లు 'బెస్ట్ స్టేట్ ఫర్ ఏరోస్పేస్' అవార్డును గెలుచుకుని 'గ్లోబల్ ఏరోస్పేస్ మ్యాప్'లో తెలంగాణ ఒక శక్తిమంతమైన కేంద్రంగా మారిందన్నారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఏరో స్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాలకు అవసరమైన ఎకో సిస్టంను రాష్ట్రంలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. టీజీ ఐపాస్ ద్వారా 15 నుంచి 30 రోజుల్లోగా అనుమతులు, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ద్వారా ఈ రంగానికి అవసరమైన 'రెడీ టూ స్కిల్ వర్క్ ఫోర్స్'ను అందిస్తున్నామన్నారు. పెట్టుబడులకు మాత్రమే కాదు, సాంకేతికత, పరిశోధన, తయారీ, నైపుణ్యాభివృద్ధిలో అమెరికాకు ఒక నమ్మకమైన దీర్ఘకాల వ్యూహాత్మక భాగస్వామిగా నిలిచేందుకు 'తెలంగాణ' సిద్ధంగా ఉందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఏఐ, సైబర్ సెక్యూరిటీ, అడ్వాన్స్డ్ మ్యాన్యుఫ్యాక్చరింగ్, స్పేస్ టెక్నాలజీ తదితర రంగాల్లో అమెరికా సంస్థలు, విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలతో కలిసి పని చేస్తామన్నారు. 'తెలంగాణ లాంటి ప్రగతిశీల రాష్ట్రాలతో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, రాబోయే రోజుల్లో ఆ దిశగా అడుగులు వేస్తాం. అమెరికా,తెలంగాణ మధ్య ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించేందుకు చొరవ చూపుతాం' అని స్టేట్ డిపార్ట్ మెంట్ మినిస్టర్ కౌన్సిలర్ పాల్ నరైన్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కెప్టెన్ ఫ్రాంక్ ఒకటా(నేవీ), రెనో బామ్‌ఫోర్డ్(డిఫెన్స్ సెక్యూరిటీ కోఆపరేషన్ ఏజెన్సీ), లెఫ్టినెంట్ కల్నల్ జాన్ కయాంగ్యాంగ్(ఆర్మీ), రెబెక్కా కింగ్(డిఫెన్స్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ), లెఫ్టినెంట్ కల్నల్ మైఖేల్ కూబ్(ఎయిర్ నేషనల్ గార్డ్), జోస్ సలాస్(డిఫెన్స్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ ఏజెన్సీ), టీజీఐఐసీ ఎండీ శశాంక, పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి, ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ డైరెక్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి క్షేత్రంలో అధికారుల మౌనరాగం

మొదటిపేజీ తరువాయి

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 16 టి రమేష్ .**




ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం సంచలనం సృష్టించిన నకిలీ టికెట్ కుంభకోణంలో కేసులో పోలీసులు దర్యాప్తులో కొంతమంది మాత్రమే పోలీసులు అరెస్ట్ చేశారని నిజాలు ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయి.తాజాగా సిబ్బంది మధ్యన గుసగుసలు దేవస్థానం అధికారులు మౌనం వెనుక రహస్యాలు ఏంటి గ్రామస్తుల మండిపడుతున్నారు.

ఆలయంలో ఇలా జరగడానికి గల కారణాలు ఏమిటి కీలకమైన విభాగాల్లో అవుట్సోసింగ్ ఉద్యోగస్తుల్ని ఎలా నియమిస్తున్నారు. వీటి వెనకాల పాత్రధారులు ఏమిటి అనుభవం ఉన్న వారిని మరొకచోట అనుభవం లేని వారిని మరొకచోట నియమిస్తే ఇలా జరగదా అని భక్తులు ప్రశ్నిస్తున్నారు.

ఆలయం ప్రాథమిక విచారణలో ఏమి తేల్చి చెప్పారు.డ్యూటీ విషయాలపై ఎస్టాబేషన్ మెంట్ సెక్షన్లో గుమస్తా రంగనాథ్ అదే సెక్షన్లో సంవత్సరాల తరబడి అదే సీటు ఎలా నియమిస్తున్నారు .దీనికి దేవస్థానం ఆలయం అధికారులకు ఏమన్నా సొమ్ములు ముడుతున్నాయా లేదా

ఆ గురువుగారు అయినటువంటి అయ్యగారు పాత్రలేమిటి అని కొన్ని ఆరోపణ వినిపిస్తున్నాయి.

డ్యూటీలు విషయాలపై చర్చలు ఆలయం సిబ్బంది ఎవరైతే సొమ్ములు ఎక్కువ ఇస్తే వాళ్లకి కీలకమైన విభాగంలో డ్యూటీ వేస్తున్నారని మరికొన్ని ఆరోపణలు ఏదేమనసరే ఆలయాన్ని చక్రం తిప్పే అయ్యగారు ఎవరు గతంలో కూడా ఈ రంగనాథ్ మీద మరి కొన్ని ఆరోపణలు వినిపించాయి అయితే కమిషనర్ ఆర్డర్ల ప్రకారం కొన్ని ఫైల్స్ పక్కదారిని పట్టిన అని ఆరోపణలు ఉన్నాయి.

ఆలయంలో జరిగే వీటిపై ద్వారకాతిరుమల లో ఒక భక్తుడు దేవదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ వారిని కమిషనర్ వారిని ఒక అర్జీ రూపంలో ఇవ్వడం జరిగింది.

దీనికి ఆలయం ఈవో ఎంక్వేరీ పేరుతో కాలయాపన చేస్తున్నారు. ఆ భక్తుడు ప్రశ్నించగా మేము ఖాళీగా లేము త్వరలోనే తెలుస్తామన్నారు .

ఆలయం పూర్తి అన్ని విభాగాల్లో ఓ అధికారి పెత్తనం చాలా ఇస్తున్నారని , ఇస్తున్నారు. ఆయనకి ముడుపులు పట్టుకెళ్తే చాలు ఎవరైనా సరే ఎవరు ఏ తప్పు చేసినా సరే ఆయనే తప్పులను సరిదిద్దుతారు. అన్ని మరి కొన్ని ఆరోపణలు ఎంక్వేరితో కాలయాపన చేసిన ఆలయం అధికారులు ఇప్పటికైనా సరే ఆ ఎంక్వయిరీని బయటపెట్టి అక్కడ జరిగిన అన్యాయాన్ని కూడా పూర్తి అరికట్టే బాధ్యత ఆలయం ఈవో కి ఉందని గ్రామస్తులు ఎంక్వేరీ ఆఫీసర్ పక్కన రంగనాథ్ ప్రశ్నలు వర్షం కురిపించారు.

నీకు సంబంధం ఏంటని ఆ భక్తుడు ప్రశ్నించగా ఎంక్వేరీ ఆఫీసర్ మీరు ముందు బయటికి వెళ్ళండి మేము చూసుకుంటాం .తనను బయటకు పంపించారు.

అయితే ఆ భక్తుడు మరొకసారి కమిషనర్ ఆశ్రమించటానికి సిద్ధంగా ఉన్నారు.

ఆలయం ఏదేమైనా సరే ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులకు వేతనాలు పెరిగితే ఇటువంటి జరగవని రూ. 12000/- నుంచి 15000/- వరకు విస్తే వాళ్ళకి జీతాలు సరిపోక ఇటువంటి వాటిలకు పాల్పడుతారని భక్తులు గ్రామస్తులు అంటున్నారు .అన్ని విభాగాలను కూడా పూర్తి ఆలయం ఈవో పరిరక్షణలో లేకపోవడం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇప్పటికైనా సరే ఈ ద్వారకాతిరుమల ఆలయంపై దృష్టి పెట్టినట్లయితే ఇటువంటి జరగమని భక్తులు మండిపడుతున్నారు.

**త్వరలో జనసముద్రం న్యూస్ మరొక భాగం**

# అభివృద్ధి లక్ష్యంగా అందరూ కలిసి పనిచేయాలి,

•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 16, 2026:**





ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా అందరూ కలిసి పనిచేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో గల మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా పంచాయితీ అధికారి వెంకటేశ్వర్ రావు, మండల తహసిల్దార్ మల్లికార్జున్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మహేష్ ప్రసాద్ తివారి, సి.ఐ. బన్సీలాల్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ అర్హులైన లబ్ధిదారులకు పథకాల ఫలాలు అందే విధంగా అందరూ సమన్వయంతో పని చేయాలని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా వరి పంట ఉత్పత్తులను కొనుగోలు చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో సన్నరకం వడ్లకు బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా దాదాపు 3 వేల 500 ఇండ్లు స్లాబ్ స్థాయి వరకు పూర్తయ్యాయని, అర్హత కలిగి ఉండి ఇందిరమ్మ ఇండ్లు రానివారు దరఖాస్తు చేసుకున్నట్లయితే మంజూరు చేసే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోలేని లబ్ధిదారులకు గుత్తేదారుల ద్వారా నిర్మించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం అందించే ఉచిత ఇసుకను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కళ్యాణ లక్ష్మీ పథకంలో అర్హులందరికీ నగదు అందించడం జరుగుతుందని తెలిపారు. అర్హులకు పెన్షన్ అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, మంచిర్యాల జిల్లాలో దాదాపు 9 వేల దరఖాస్తులు అందాయని, ఈ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అర్హులకు పెన్షన్ అందించడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డు రానివారు దరఖాస్తు చేసుకున్నట్లయితే నిబంధనల ప్రకారం మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెన్నూర్ పట్టణంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు పూర్తి కాబడి ప్రారంభానికి సిద్ధంగా ఉందని, 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. మంచిర్యాల జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో ఈ విద్యా సంవత్సరం 3 శాతం మంది విద్యార్థులు చేరారని, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలకు వస్తున్నారని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలను ఉన్నత స్థాయిలో అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించేందుకు ఆర్.ఓ. ప్లాంట్ ఏర్పాటు, కాస్మోటిక్, డైట్ చార్జీలను పెంచి నిర్దిష్టమైన మెనూ అమలు చేయడం ద్వారా విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ లో అంతర్గత రహదారులు, మురుగు కాలువ వ్యవస్థను అభివృద్ధి చేయడం జరుగుతుందని, మున్సిపల్ వార్డులలో సౌర విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని, మండల కేంద్రం నుండి ప్రతి గ్రామానికి రహదారులను అనుసంధానించడం ద్వారా ప్రభుత్వ సేవలను మరింత విస్తరించడం జరుగుతుందని తెలిపారు. డి.ఎం.ఎఫ్.టి., సిఎస్ఆర్ ఇతర నిధుల ద్వారా పనులు చేపట్టడం జరుగుతుందని, బిల్లులు పెండింగ్ ఉన్నట్లయితే వివరాలు సమర్పిస్తే చెల్లించే దిశగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాలకు, మున్సిపాలిటీలకు మంజూరు చేయబడిన నిధులను ప్రణాళిక ప్రకారంగా ఖర్చు చేయాలని, అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని, ఇందులో భాగంగా సోలార్ పవర్ ప్లాంట్, మందమర్రిలో పెట్రోల్ బంక్ నిర్వహణకు స్వయం సహాయక సంఘాల సభ్యులకు అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో చెన్నూర్ పట్టణంలో అనువైన ప్రాంతంలో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహించడం జరుగుతుందని, నిబంధనల ప్రకారం ప్రతిపాదనలు సమర్పించినట్లయితే మంజూరుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వివిధ వ్యాపార రంగాలలో మహిళలు అభివృద్ధి చెందేందుకు అవసరమైన శిక్షణ అందించి మహిళలు ఆర్థిక స్వావలంబన పొందేలా తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు తాము పొందిన రుణాలను సకాలంలో తిరిగి చెల్లించి మరింత రుణం పొందవచ్చని తెలిపారు. సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలులో ఏమైనా సమస్యలు తలెత్తినట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని, సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన పథకాలను క్షేత్రస్థాయిలో అమలు చేసేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అనంతరం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన అరైవ్ అలైవ్ కార్యక్రమానికి చెన్నూర్ సి.ఐ. బన్సీలాల్ తో కలిసి హాజరై రహదారి భద్రత నిబంధనలపై అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్ లో ప్రయాణించేవారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని, రహదారి భద్రతా నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు.

అంతకుముందు చెన్నూర్ పట్టణంలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. పట్టణంలోని గెర్రె కాలనీ, మార్కెట్ యార్డు ప్రాంతాలలో అమృత్ 2.0 పథకంలో భాగంగా చేపట్టిన నీటి ట్యాంకుల నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలపై అవగాహనకు మండల సమావేశాలు --- కలెక్టర్ చాహత్ బాజ్ పాయి





•ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలి

•రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు

•వచ్చే ఏడాది నాటికి సంపూర్ణ క్షయ రహిత జిల్లాగా చేద్దాం

•గ్రామాల్లో గంజాయి నియంత్రణకు చర్యలు చేపట్టాలి

**ఎల్కతుర్తి ఏప్రిల్ 16 (జనసముద్రం):** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు గ్రామ,మండల స్థాయి సమావేశాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి తెలిపారు. ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఎస్ఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో "ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహించిన మండల స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు తమ తమ పథకాల వివరాలను వెల్లడించారు. కలెక్టర్ మాట్లాడుతూ, రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతోందని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ప్రతి వారం బిల్లులు సమయానికి చెల్లిస్తున్నామని తెలిపారు. ఎల్కతుర్తి మండలంలోని చింతలపల్లి, ఇందిరానగర్, గుంటూరుపల్లి గ్రామాలు 100 శాతం ప్రగతి సాధించడం అభినందనీయమన్నారు. మిగతా గ్రామాలు కూడా అదే దిశగా ముందుకు సాగాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని, అవసరమైన వారికి బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు అందిస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో చిన్న సమస్యలను స్థానికంగా పరిష్కరించి సౌకర్యాలను మెరుగుపరచాలని సర్పంచులకు సూచించారు. విలేజ్ న్యూట్రిషన్ డే కార్యక్రమాల ద్వారా గర్భిణీలు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. ఆశా, ఏఎన్ఎం సిబ్బంది కృషితో జిల్లాలో టిబి కేసులు తగ్గుముఖం పట్టాయని, వచ్చే ఏడాది నాటికి సంపూర్ణ క్షయ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకోవాలని పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం గ్రామాల్లో రోడ్డు సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేసి, ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించాలని సూచించారు. గంజాయి వ్యాప్తిని అరికట్టేందుకు గ్రామ స్థాయిలో చర్యలు చేపట్టి యువతలో చైతన్యం కల్పించాలని అన్నారు. సమావేశం అనంతరం అంగన్వాడీ చిన్నారులకు దుస్తులను పంపిణీ చేసిన కలెక్టర్, టీచర్లు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు పాల్గొన్నారు.

# డ్రైనేజ్ సమస్యను వెంటనే పరిష్కరిస్తాం మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 17**



కూకట్పల్లి అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని సుభాష్ చంద్ర బోస్ నగర్ కాలనీ లోని ఒక గల్లీలో డ్రైనేజీ లైన్ నిత్యం పొంగుతూ సమస్యగా ఉందని కాలనీ వాసులు డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా వెంకటేష్ గౌడ్ సుభాష్ చంద్రబోస్ కాలనీలో పర్యటించి, సమస్యను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో నివాసాలు పెరిగి, డ్రైనేజీ లైన్ చిన్నగా ఉండడంతో నిత్యం నిండిపోతు సమస్య ఏర్పడిందని అన్నారు. కాబట్టి సుభాష్ చంద్రబోస్ కాలనీ డ్రైనేజీ సమస్యను శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ దృష్టికి తీసుకువెళ్లి త్వరలో పెద్ద డ్రైనేజీ లైన్ ను నిర్మించి, వెంటనే సీసీ రోడ్డు కూడా శాంక్షన్ చేయించి సమస్యను పరిష్కరిస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, గోపాల్, పోశెట్టిగౌడ్, లింగం, సుధాకర్, నాగార్జున, షేక్ బీబీ, నాగరాజు, ఖలీమ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర రెండవ మహాసభలకు విస్తృత

జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల మనోహర్ పిలుపు

**హనుమకొండ, ఏప్రిల్ 16(జనసముద్రం)**




దళిత హక్కుల పోరాట సమితి(హెచ్ పి ఎస్) రాష్ట్ర రెండవ మహాసభలను విజయవంతం చేయాలని ఆ సమితి హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల మనోహర్ పిలుపు నిచ్చారు. డి హెచ్ పి ఎస్ రాష్ట్ర రెండవ మహాసభలు ఏప్రిల్ 17, 18 తేదీలలో వరంగల్ పట్టణంలోని అప్నాస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించబడనున్నాయి. ఇందులో భాగంగా ఏప్రిల్ 17 న ఉదయం 10:30 గంటలకు ఇస్లామియా కాలేజ్ గ్రౌండ్ నుండి వందలాది మందితో భారీ ప్రజా ప్రదర్శన ప్రారంభమవుతుంది. అనంతరం ఉదయం 11:30 గంటలకు అప్నాస్ ఫంక్షన్ హాల్, పోచమ్మ మైదానంలో బహిరంగ సభ జరుగనుంది. ఈ బహిరంగ సభకు జిల్లా నలుమూలల నుండి దళిత సామాజిక వర్గాలకు చెందిన నాయకులు, మేధావులు, వివిధ వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై మహాసభలను విజయవంతం చేయాలని నిమ్మల మనోహర్ కోరారు. ఈ మహాసభల ద్వారా దళితుల హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, సమానత్వం వంటి ముఖ్య అంశాలపై చర్చలు జరగనున్నట్లు తెలిపారు.

# ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 16,2026:**





రాష్ట్ర ప్రజల సంక్షేమం అభివృద్ధి, కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మంచిర్యాల జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ అన్నారు, భీమారం రైతు వేదిక వద్ద నిర్వహించిన భీమారం మండల స్థాయి కార్యక్రమానికి ముఖ్యఅతిథి హాజరయ్యారు, భీమారం మండల ఎంపీడీవో మధుసూదన్, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను అర్హులైన ప్రతి ఒకరికి వర్తింపజేస్తున్నట్లు, అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని అన్నారు, భీమారం ఎస్సై ఏ. రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణకు చేపట్టిన అరైవ్, అలైవు, యొక్క ఉద్దేశాన్ని ప్రజలకు అవగాహన సదస్సుల ద్వారా తెలియజేస్తున్నట్లు, ప్రతి ఒక్కరూ వాహనాలు నడిపేటప్పుడు నిబంధనలను, పాటించాలని కోరారు, భీమారం తహసిల్దార్ ఎం. సదానందం మాట్లాడుతూ భీమారం మండలంలో నూతనంగా 635 రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి చెక్కులు 150, షాదీ ముబారక్ చెక్కులు 1 పంపిణీ, మహాలక్ష్మి గ్యాస్ పథకం ద్వారా 1769 మందికి సబ్సిడీ , 200 యూనిట్ల ఉచిత కరెంట్ భీమారం మండలంలో 3200 మందికి అందజేస్తున్నట్టు తెలిపారు, భీమారం మండల హౌసింగ్ ఏ ఈ, ఎస్, రుచిత, మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 320 ఇండ్లు మంజూరు అయినట్టు, 215 ఇండ్లు పునాది దశలో ఉన్నట్టు, 70 తుది దశకు చేరుకున్నట్టు, 15 పూర్తిగా నిర్మాణమైనట్టు తెలియజేశారు, వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ మాట్లాడుతూ, భీమారం మండల వ్యాప్తంగా 5263 మంది రైతులకు సుమారుగా నాలుగు కోట్ల 40 లక్షల రూపాయలను రైతు భరోసా ద్వారా అందజేసినట్టు, మరణించిన 8 మంది రైతులకు 40 లక్షల రూపాయలు అందజేసినట్టు తెలిపారు, ఐకెపి ఎపిఎం గద్దం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా క్రాంతి పథకం ద్వారా 15 కోట్ల రూపాయలను భీమారం మండలంలో స్వయం సహాయక బృందాలకు అందజేసినట్టు, వడ్డీ లేని రుణాలు 86 లక్షలు అందజేసినట్టు తెలిపారు, ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు

# వల్భాపూర్ గ్రామంలో బడిబాట కార్యక్రమం -- ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ప్రచారం

•అందరికీ విద్య -- మనందరి బాధ్యత బద్దం సుదర్శన్ రెడ్డి

**ఎల్కతుర్తి ఏప్రిల్ 16(జనసముద్రం)**





హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్భాపూర్ గ్రామంలో "ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట" కార్యక్రమం సందర్భంగా పాఠశాల సిబ్బంది విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గ్రామంలోని ప్రతి విద్యార్థి తల్లిదండ్రులను నేరుగా కలుసుకుని, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలు విద్యా రంగంలో విశిష్ట ఫలితాలు సాధిస్తున్నాయని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఎల్కతుర్తి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల--వల్భాపూర్ తన ప్రతిభను చాటుకుంటోంది. 2023--2024 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించిన ఈ పాఠశాల, 2024--2025 విద్యా సంవత్సరంలో అత్యధిక జీ పి ఏ సాధించి జిల్లాలో ఆదర్శ పాఠశాలగా నిలిచింది. ఈ విజయాలకు బడిబాట కార్యక్రమం ద్వారా వచ్చిన మార్పులు, ఉపాధ్యాయుల అంకితభావం, విద్యార్థుల కృషి ప్రధాన కారణమని పేర్కొన్నారు. పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, ఆధునిక బోధనా విధానాలు, డిజిటల్ లెర్నింగ్ సదుపాయాలు, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉదయం అల్పాహారం, రుచికరమైన మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అలాగే విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలకు కూడా ప్రాధాన్యం ఇస్తున్నట్లు వివరించారు. "అందరికీ విద్య -- మనందరి బాధ్యత!" అనే నినాదంతో పాఠశాల అభివృద్ధికి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు గ్రామస్థులు కలిసి కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి, నాణ్యమైన విద్యను అందించేందుకు ముందుకు రావాలని పాఠశాల కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈ కార్య క్రమంలో ప్రధానోపాధ్యాయులు బద్దం సుదర్శన్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, వెంకటస్వామి, వెంకట సుహాసిని, కళ్యాణి, పద్మలత, రమాదేవి, శోభారాణి, ప్రేమ్ ప్రసాద్ రావు, అఖిల తదితరులు.

# సురారం గ్రామంలో ఉపాధి పనులలో ప్రమాదం -- నలుగురు కూలీలకు గాయాలు

**ఎల్కతుర్తి ఏప్రిల్ 16 (జనసముద్రం)**





హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సురారం గ్రామంలో గురువారం ఉపాధి హామీ పనులు కొనసాగుతున్న సమయంలో ప్రమాదం చోటుచేసుకుంది. పనులు చేస్తుండగా నలుగురు కూలీలకు తేనెటీగలు కుట్టడంతో గాయపడ్డారు. గాయపడిన వారిలో కోరె అయిలయ్య, ఎంజాల వెంకటయ్య తదితరులు ఉన్నారు. వీరు కంటి భాగంలో గాయాల వల్ల అస్వస్థతకు గురయ్యారు. ఘటనను గమనించిన స్థానికులు వెంటనే అప్రమత్తమై 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అంబులెన్స్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని బాధితులకు ప్రాథమిక చికిత్స అందించి, అనంతరం హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం గాయపడిన కూలీల ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనతో గ్రామంలో ఆందోళన నెలకొంది. ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రాంతాల్లో తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

# జగన్ పాలనలో మహిళలకు పెద్దపీట

ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి

మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళా పక్షపాతి అని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మరోసారి స్పష్టం చేశారు. జగన్ పాలనలో మహిళలకు 'గోల్డెన్ పిరియడ్' అనే విషయం అందరికీ తెలిసిందేనన్నారు. 'జగన్ పాలనలో మహిళల భద్రత కోసం దిశ చట్టం, యాప్, ప్రత్యేక పోలీస్ స్టేషన్లు తీసుకువచ్చారు. ప్రతి పథకంలో మహిళలకే ప్రాధాన్యం. అమ్మ ఒడి, చేయూత, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఉదాహరణలు. స్థానిక సంస్థల్లో 50? కంటే ఎక్కువగా మహిళలకు అవకాశం కల్పించిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిది. మహిళా బిల్లుకు వైఎస్సార్‌సీపీ సంపూర్ణ మద్దతు. టీడీపీ ఎంపీ బైరెడ్డి శబరి వ్యాఖ్యలు అభ్యంతరకరం.

కూటమి పాలనే మహిళలకు డార్క్ పిరియడ్. సాక్షాత్తు ఎంపీగా ఉన్న శబరినే సీఎంవో అధికారి అవమాన్తే సీఎం చంద్రబాబు ఖండించలేదు. మహిళలపై అవమానకర వ్యాఖ్యల చేసిన చరిత్ర టీడీపీదే. మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేని చంద్రబాబును మహిళా ఎంపీ శబరి నిలదీయాలి. సోషల్ మీడియాలో మహిళలను అవమానిస్తున్నది టీడీపీనే. మహిళల గౌరవం గురించి మాట్లాడే ముందు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# వ్యాధుల నియంత్రణలో భాగంగా దోమల వృద్ధిని అరికట్టాలి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 16, 2026:**





వ్యాధుల నియంత్రణలో భాగంగా దోమల వృద్ధిని అరికట్టాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు డా.వేదవ్యాస్, టి-హబ్ ప్రతినిధి డా.శిల్ప లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 16 నుండి మే 15 వరకు జిల్లాలో వెక్టర్-బోర్న్ వ్యాధుల నివారణకు ప్రాధాన్యత ఇవ్వాలని, దోమలు, టిక్స్, ఫ్లీలు ద్వారా వ్యాప్తి చెందే మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా వంటి వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి నివారించేందుకు వైద్య శాఖ ముందుండి చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లా, మండల స్థాయిలో పారిశుద్ధ్య కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సరిపడా నిధులు అందుబాటులో ఉన్నాయని, సరైన విధంగా వినియోగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. గ్రామాలు, పట్టణాలలో గుంతలు పూడ్చడం, మురుగు కాలువలు శుభ్రపరచడం, నిల్వ నీరు తొలగించడం వంటి పనులు క్రమం తప్పకుండా చేపట్టాలని, సిబ్బంది తక్కువగా ఉన్న ప్రాంతాల్లో కార్మికులను వినియోగించి పనులను కొనసాగించాలని తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థలు, సంక్షేమ వసతి గృహాలలో ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు చేపట్టి, నెలవారీ ప్రణాళికను అమలు చేయాలని తెలిపారు. జూన్ 12న విద్యా సంవత్సరం పునఃప్రారంభమయ్యే నేపథ్యంలో పాఠశాలలలో 2-3 రోజుల ముందు శుభ్రపరిచే పనులు పూర్తి చేయాలని, విద్యార్థులకు అందించే ఆహారం పరిశుభ్రంగా ఉండేలా చూడాలని తెలిపారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని దోమల నివారణ చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా నిల్వ నీరు ఉండకుండా చర్యలు తీసుకోవాలని, జూన్ 5వ తేదీ నుండి 15వ తేదీ వరకు మరొక దశలో వైద్య శాఖ చర్యలు కొనసాగించాలని తెలిపారు. జిల్లాలో మందులు, ద్రావణాలు, పడకలు సమృద్ధిగా ఉన్నాయని, మండల స్థాయిలో సిబ్బంది రోగులకు తగిన సేవలు అందించాలని ఆదేశించారు. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాల పరిధిలోని గ్రామాలలో నెల రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, కీటక దళిత వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టడం, దోమల వృద్ధిని అరికట్టడం, దోమల ద్వారా వచ్చే వ్యాధులను నియంత్రించడం కొరకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే పాఠశాలలలో దోమల మందు పిచికారి చేయాలని తెలిపారు. నివాసాలలో దోమతెరలు, ఇంటి కిటికీలకు జాలీలు వాడటం, ఇంటి ఆవరణలో, నీళ్ళకుండీలు, బావుల వద్ద పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. బోదకాలు నివారణకు జిల్లాలో సంవత్సరానికి ఒక మోతాదు డిఇసి మాత్రలు వాడడం వ్యాధిగ్రస్తులకు ఉపశమనం కలిగిస్తుందని, జిల్లాలో కీటక జనతా వ్యాధులు వ్యాపించకుండా చర్యలు చేపట్టడంలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. జిల్లాలోని తెలంగాణ డయాగ్నొస్టిక్స్ ఆధ్వర్యంలో నెల రోజుల పాటు జిల్లాలో వైద్య శిబిరమును ఏర్పాటు చేసి వ్యాధిగ్రస్తులను గుర్తించి తగు వైద్య చికిత్స అందించాలని తెలిపారు. వేసవి అయినందున వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, తెలిపారు. మధ్యాహ్నము 12 గంటల నుండి 4 గంటల మధ్యలో ఎండ తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ఆ సమయంలో ప్రజలు బయటకు రాకుండా ఉండేలా వివరించాలని, అన్ని గ్రామాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగినదని తెలిపారు. ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు గొడుగు, తెల్లటి నూలు వదులు దుస్తులు ధరించాలని, తలపై టోపీ, రుమాలు ధరించాలని తెలిపారు. ఉదయం 11 గంటల లోపు సాయంత్రం 4 గంటల తర్వాత మాత్రమే ఆరు బయట పని చేసుకోవాలని. వడదెబ్బ తగిలిన వ్యక్తిని చల్లని గాలి ఉన్న నీడ ప్రదేశానికి చేర్చాలని, 108 ద్వారా ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. విధులలో నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం కార్యక్రమాల సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ ప్రశాంతి, సబ్ యూనిట్ అధికారి సిహెచ్ వెంకటేశ్వర్లు, ఎం.టి.ఎస్. శ్రీనివాస్, కిరణ్, ఆర్ఎస్ పద్మ వసుమతి, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, సిబ్బంది పాల్గొన్నారు.

# మృతురాలికి భగవంతుడు శాంతి ప్రసాదించాలి.. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్.





## ...పాషా, అజీమ్ లకు పరామర్శ..

**కోరుట్ల నియోజకవర్గం జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 16 మహమ్మద్ అఫ్రోజ్ మెట్‌పల్లి:**

ఇటీవల మరణించిన ఖుతుబోద్దీన్ పాషా,అజీమ్ ల తల్లి ఆత్మకు భగవంతుడు శాంతి ప్రసాదించాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా, మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ప్రధాన కార్యదర్శి అజీమ్ లను ఆయన పరామర్శించారు. తల్లి మృతికి గల కారణాలు తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రామ్ రెడ్డి, కౌన్సిలర్ పురు షోత్తం,మాజీ కౌన్సిలర్ కిషోర్,మాజీ కో ఆప్షన్ మెంబర్ పన్నాల మాధవ రెడ్డి, పూదరి సుధాకర్ గౌడ్, విష్ణు వర్ధన్, మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి, మొరపు తేజ,చిరంజీవి, ఫరూక్ బెగ్, జియా ఉల్ హక్,మురళి,వేముల ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

# మండల స్థాయి సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం.





**జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 16.**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పినపాక మండల స్థాయి సమావేశం జి.వి.ఆర్ గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి గ్రామానికి చేరేలా కృషి చేస్తున్నామని, ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడమే లక్ష్యంగా ఈ 99 రోజుల ప్రణాళిక అమలు జరుగుతోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ టీచర్లకు 20 స్మార్ట్ ఫోన్లను అందజేశారు.మండల స్థాయిలో అధికారుల సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేయాలని, ప్రజలకు నాణ్యమైన సేవలు అందేలా పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి తాతారావు, ఎంఆర్వో శ్రీనివాస రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే. వెంకటేశ్వరరావు, అగ్రికల్చర్ అధికారి వెంకటేశ్వర్లు, మండల ఏఈఈ ఆర్‌డబ్ల్యూఎస్ ప్రవీణ్ కుమార్, ఏఈ పీఆర్ వంశీ, సీడీపీవో జయలక్ష్మి, ఐసీడీఎస్ సూపర్వైజర్లు టీ భద్రమ్మ, సుష్మ, ఎం. సత్యవతి, ఎలక్ట్రిసిటీ ఏఈ వేణుగోపాల్, మండల విద్యాశాఖ అధికారి నాగయ్య, మండల వెటర్నరీ డాక్టర్ ఉజ్వల, పిహెచ్సీ డాక్టర్ అనిల్, ఆర్ డ బీ డి సతీష్, ఇరిగేషన్ ఏఈ నరేష్, ఏపిఎం ఐకెపి విజయ, ఫిషరీ ఫీల్డ్ ఆఫీసర్ అనిల్, హౌసింగ్ ఏఈ వెంకటేష్, మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం, ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వోపా ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 16 ఏప్రిల్**

తేది: 16-04-2026 రోజున ఉదయం 11 గంటలకు విశ్వబ్రాహ్మణ ఆఫీసియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (వోపా) హుజూరాబాద్ నియోజకవర్గం వారు మరియు కట్ట విజయవర్ధన్ ఆర్థిక సౌజన్యంతో గాంధీ చౌక్ జమ్మికుంట నందు ప్రజల కోసం వేసవి తాపాన్ని తట్టుకునేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రమును జమ్మికుంట మున్సిపాలిటీ కమిషనర్ ఆయాజ్ గారు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వోపా అధ్యక్షులు బ్రహ్మశ్రీ గడ్డ సత్యనారాయణ, డి.లక్ష్మీనారాయణ, లింగంపేట సత్యం, మంగళ సత్యనారాయణ మరియు ఇతర సభ్యులు, వీరితో పాటు హుజూరాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు కట్ట నాగభూషణాచారి, ప్రధాన కార్యదర్శి మునిగంటి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు మామిడోజు సదానంద చారి, వద్ధారి సత్యనారాయణ, విజయగిరి ఈశ్వరయ్య, ఉప్పుల భాస్కరాచారి, విజయగిరి శ్రీనివాస్, సూరోజు సత్యనారాయణ, శంకర్ పాల్గొన్నారు.

# వృద్ధుల పట్ల గౌరవం సమాజ బాధ్యత: కే. లక్ష్మి

**మేడ్చల్ మల్కాజిగిరి16 ఏప్రిల్ (జన సముద్రం న్యూస్):**





వయోవృద్ధులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని మిర్జాల్‌గూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కే. లక్ష్మి అన్నారు.
సేవా కార్యక్రమాలలో భాగంగా గురువారం మిర్జాల్‌గూడలోని సెయింట్ ఆంథోనీ వృద్ధాశ్రమాన్ని సందర్శించిన ఆమె, అక్కడి వృద్ధులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడంతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో సేవా భావాన్ని పెంపొందించుకోవాలని, ముఖ్యంగా వృద్ధులను ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. వృద్ధుల పట్ల గౌరవం చూపడం ద్వారా సమాజం మరింత మానవత్వంతో ముందుకు సాగుతుందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, గౌతమ్ నగర్ డివిజన్ అధ్యక్షుడు వైనాల ప్రవీణ్ కుమార్, విజయ వినాయక ఆలయ కమిటీ మాజీ చైర్మన్ సిరిగిరి రాజు, పీవీ సత్యనారాయణ, రాజు ముదిరాజ్, శ్రీకాంత్ మోహన్ యాదవ్, బిట్టు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి కాలం దృష్ట్యా పోలీసులు, మీడియా ప్రతినిధులకు చల్లని నీరు మజ్జిగ పంపిణీ,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 16:**



మండుతున్న ఎండల మధ్య విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది, వృద్ధ, మహిళా ప్రయాణికులకు, మీడియా మిత్రులకు ఉపశమనం కల్పించే ఉద్దేశంతో శ్రీ సూర్యనారాయణ సేవాసమితి ఆధ్వర్యంలో నీటి బాటిళ్లు, మజ్జిగ పంపిణీ చేశారు. మంచిర్యాల పట్టణంలోని ముఖ్య ప్రాంతాల్లో నిర్వహించిన ఈ సేవా కార్యక్రమానికి మంచి స్పందన లభించింది.
ఈ సందర్భంగా సమితి సభ్యులు కె. మనోజ్ కుమార్, మాట్లాడుతూ, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు సేవ చేస్తున్న వారిని ఆదుకోవడం తమ బాధ్యతగా భావించి ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో కురుమచలం మనోజ్ కుమార్, పవన్, ఇస్రాయిల్, రాజు నాయక్, శ్రీధర్ పాల్గొన్నారు.

# దళిత రత్న అవార్డు అందుకున్న ఎన్. వినయ్ మాదిగ



**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 17**

మల్కాజిగిరి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ భీమ్ రావు అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా ప్రదానం చేసే ప్రతిష్టాత్మక "దళిత రత్న" అవార్డుకు ఈ సంవత్సరం మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఎన్. వినయ్ మాదిగ ఎంపికయ్యారు.వికలాంగుల హక్కులు, సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం కోసం గత కొన్ని సంవత్సరాలుగా అలుపెరగని పోరాటం చేయడం తో పాటు, ఎస్సీ వర్గీకరణ మరియు సామాజిక న్యాయం కోసం చేసిన కృషికి గుర్తింపుగా ఈ అవార్డు ఆయనకు లభించింది.హైదరాబాద్‌లోని రవీంద్ర భారతీ లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన అంబేద్కర్ వారోత్సవాల కార్యక్రమంలో ఈ అవార్డును అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ జాతీయ నాయకుడు థిప్పరపు లక్ష్మణ్ మాదిగ, నాయకులు కనకరాజు మాదిగ, అంజి మాదిగ, మనోహర్ మాదిగ మరియు అంబేద్కర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.మల్కాజిగిరి ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు ఎంఆర్పీఎస్ సంస్థల సహకారంతో ఈ అవార్డు అందుకోవడం జరిగిందని వినయ్ మాదిగ తెలిపారు. ఈ సందర్భంగా తనకు సహకరించిన అందరికీ ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు. స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం

**కౌన్సిలర్ పాపిశెట్టి రాము**





**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**

పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషికి తోడు స్వచ్ఛంద సంస్థలు సైతం ముందుకు రావడం అభినందనీయమని ప్రముఖ సంఘ సేవకులు, ఆమనగల్లు మున్సిపాలిటీ 5వ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రాము అన్నారు. గురువారం మండల పరిధిలోని కోనాపూర్ గ్రామంలో హైదరాబాద్ కు చెందిన శ్రీవాణి భాస్కర్ దంపతులు వారి కుమార్తె నిషిత పేరుతో నిషా ఫౌండేషన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కౌన్సిలర్ పాపిశెట్టి రాము,ఎంఈఓ పాండు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నిషా ఫౌండేషన్ వారితో కలిసి బ్యాగులు, ప్లేట్స్, వాటర్ బాటిల్, గ్లాస్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. నేడు సమాజంలో ఉన్నత స్థానాల్లో ఉన్న వారు చాలామంది ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్నవారేనని గుర్తు చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాలని కోరారు. తమ వంతు సామాజిక బాధ్యతగా విద్యార్థులకు అందించిన నిషా ఫౌండేషన్ షూస్ నిర్వాహకులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు జయకుమార్ సుజాత, పాఠశాల హెడ్మాస్టర్ విజేత, ఉపాధ్యాయులు కిరణ్, స్వాతి, శ్రీలత, పద్మ మరియు శ్రీను నాయక్, శివకృష్ణ, భాస్కర్, శ్రీనాథ్, ఈదమయ్య, రమేష్, మహేష్, శేఖర్, జగన్, మహేష్, నారయ్య, ప్రేమలత, సంతోషి, కుమార్, వెంకటేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# తమిళనాడు ఎన్నికల ప్రచారంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్





**జనసముద్రం జగిత్యాల నియోజకవర్గం (ఏప్రిల్ 16)**

తమిళనాడు ఎన్నికల ప్రచారంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొన్నారు.
తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రచారం ఊపందుకుంది. ఈ క్రమంలో చెన్నై సౌత్ ప్రాంతంలోని వెలచ్చేరి నియోజకవర్గంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ (కాంగ్రెస్) అభ్యర్థి జె.ఎం.హెచ్. హసన్ మౌలానా తరపున ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచార కార్యక్రమంలో జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొని, స్థానిక ప్రజలను కలుసుకుని కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారం విషయంలో కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తుందని ఆమె పేర్కొన్నారు.
అలాగే, వెలచ్చేరి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రచారంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# గురువుని కలిసిన ఆనందంలో ఎమ్మెల్యే పాయం.

**జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 16.**





పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తన విద్యా వయసులో ప్రభుత్వ పాఠశాల నందు తెలుగు ఉపాధ్యాయుడిగా బోధించిన గురువు ఎర్రాప్రగడ రామమూర్తి గృహానికి స్వయంగా వెళ్లి గురువారం సందర్శించారు.గురువుల పట్ల గౌరవం ఎంత ముఖ్యమో ఈ సంఘటన మండల ప్రజలకు చాటిచెప్పింది. తన ఇంటికి వచ్చిన శిష్యుడిని రామమూర్తి పుష్పగుచ్ఛంతో స్వాగతించి శాలువాతో ఘనంగా సత్కరించారు.అనంతరం గురువుగారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, రానున్న మే 10న నిర్వహించనున్న రామమూర్తి రచించిన పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమానికి తప్పకుండా హాజరవుతానని తెలిపారు. చాలా కాలం తర్వాత గురువుగారిని కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఈ సందర్భంగా పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ ఘటన గ్రామంలో మంచి సందేశాన్ని ఇచ్చింది. గురువుల పట్ల గౌరవం ఎప్పటికీ తగ్గకూడదని, ప్రతి ఒక్కరూ తమ గురువులను స్మరించుకోవాలని ప్రజలు అభిప్రాయపడ్డారు.

# సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ మహిళ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం,

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 16, 2026: మంచిర్యాల**

జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రభుత్వం కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో కళాశాల ప్రిన్సిపల్ ఆర్. పాండురంగ శర్మ, వైస్ ప్రిన్సిపల్ జి. అనూష, అధ్యాపక బృందంతో కలిసి అడ్మిషన్ల సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ 2026-27 విద్యా సంవత్సరానికి గాను డిగ్రీలో అడ్మిషన్లు ప్రారంభించడం జరిగిందని, 2018 నుండి ఇప్పటివరకు అత్యుత్తమ వార్షిక ఫలితాలతో విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. కళాశాలలో ఉన్నత విద్య, పోటీ పరీక్షల శిక్షణకు, ప్రతిరోజు




విద్యార్థుల మానసిక వికాసానికి ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బి. ఎ., బి. కామ్., బి. ఎస్ సి. లలోని వివిధ కోర్సులు అందించడం జరుగుతుందని, నిష్ణాతులైన మహిళ అధ్యాపకులచే బోధన అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు కాస్మోటిక్



చార్జెస్, యూనిఫామ్, ట్రాక్ షూ, నోట్ బుక్స్, స్పోర్ట్స్ షూ, స్టేషనరీ అందించడం జరుగుతుందని, ఇంటర్నెట్ సదుపాయంతో కంప్యూటర్ ల్యాబ్ అందుబాటులో ఉందని, మెనూ ప్రకారం రుచికరమైన భోజనం, సైన్స్ ల్యాబ్, 10వేలకు పైగా పుస్తకాలతో గ్రంథాలయం, ఎన్ ఎస్ ఎస్ - 2 యూనిట్లు ఉన్నాయని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తులను నేరుగా కళాశాల కార్యాలయంలో / https://rdcmncl.blogspot.com/2026/04/application-for-degree-first-year-2026.html వెబ్ సైట్ లో ఈ నెల 25వ తేదీలోగా సమర్పించాలని తెలిపారు. ఈనెల 27వ తేదీన కౌన్సిలింగ్ నిర్వహించి జూన్ 1వ తేదీ నుండి తరగతులు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జీరో యాక్సిడెంట్ జోన్ గా. మెదక్ జిల్లా తయారు కావాలి కలెక్టర్..

- కంటి చూపు బాగా ఉంటేనే సురక్షిత ప్రయాణం డ్రైవర్లకు కలెక్టర్ సూచన...
- వాహన డ్రైవర్లకు ఏర్పాటుచేసిన కంటి వైద్య శిబిరాన్ని పరిశీలించిన కలెక్టర్...
- అతివేగం, డ్రింక్ అండ్ డ్రైవ్, ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం ప్రమాదాలకు సాంకేతాలు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు....
- వాహనదారులు బాధ్యతగా హెల్మెట్, సీటు బెల్ట్ ధరించాలి.....
- ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ల పంపిణీ, సిగ్నేచర్ క్యాంపై నిర్వహణ వాహన డ్రైవర్లకు కంటి పరీక్షలు....
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ , జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు.....





**మెదక్ జిల్లా, ప్రతినిధి ,ఏప్రిల్ 16( జన సముద్రం న్యూస్):-**

జీరో యాక్సిడెంట్ జోన్ గా మెదక్ జిల్లాను తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. 99 రోజుల ప్రగతి ప్రణాళికలో అరైవ్-అలైవ్ కార్యక్రమంలో భాగంగా మెదక్ మండల కేంద్రంలో బాలాజీ ఫంక్షన్ హాల్ లో రోడ్డు ప్రమాదాల నివారణపై ద్విచక్ర వాహనదారులు, కారు డ్రైవింగ్ చేసేవారు హెల్మెట్ సీట్ బెల్ట్ ధరించడం పై పోలీస్-రవాణా శాఖ సంయుక్త ఆధ్వర్యంలోఅవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలోనే హార్ట్ ఎటాక్ గురైన వారికి సిపిఆర్ ద్వారా ప్రాణదానం చేయవచ్చు అనే నినాదంతో సర్జన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ ప్రత్యక్షంగా విద్యార్థులకు ప్రజలకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో జీరో యాక్సిడెంట్ జోన్ గా తీర్చిదిద్దాలని అన్నారు. పోలీస్ రవాణా శాఖ సమన్వయంతో నిర్వహించిన రోడ్డు ప్రమాదాల నివారణ, వాహనదారులు హెల్మెట్ సీట్ బెల్ట్ పెట్టుకోవడం వల్ల జరిగే ప్రాణం నష్టాలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా వివరించడం జరిగిందని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అందరం కృషిచేద్దామని అన్నారు. మానవ తప్పిదాలవలనే

# డిండిలో అగ్రికల్చర్ కాలేజీని ఏర్పాటు చేయాలి:- తూం బుచ్చిరెడ్డి

**జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 16: డిండి :-**

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలో ప్రభుత్వ వ్యవసాయ విత్తనోత్పత్తి క్షేత్రంలో అగ్రికల్చర్ డిప్లమా కాలేజీకి సరిపడా భూమి ఉన్నందున అగ్రికల్చర్ డిప్లమా కాలేజీ ని ఏర్పాటు చేస్తే విద్యార్థులకు ప్రయోగాత్మకంగా,అనుకూలంగా ఉంటుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి అన్నారు. బుధవారం ఇంటింటికి సిపిఐ అనే నినాదంతో డిండి మండలంలోని తవక్లాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి పాల్గొని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ,సిపిఐ పార్టీ బలోపేతానికి విరాళాలు అడుగుతూ ప్రజల సలహాలు,సూచనలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిండి మండల కేంద్రంలో అగ్రికల్చర్ డిప్లమా కాలేజీ ఏర్పాటు చేయాలని మండల కేంద్రంలో డిండి ప్రాజెక్టు ఉన్నందున నీళ్లు నిల్వ ఉండడంతో ఇక్కడ అనుకూలమైన స్థలం కళాశాలలో



ప్రయోగాలు చేయడం కోసం అనుకూలమైన భూమి కూడా ఉందన్నారు. ప్రభుత్వం ఆలోచన చేసి అగ్రికల్చర్ డిప్లమా కాలేజీ ఏర్పాటు చేయాలని సిపిఐ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. భవిష్యత్తులో నక్కల గండి సొరంగమార్గం పూర్తయితే లిఫ్ట్ ద్వారా డిండి ప్రాజెక్టు నిత్యం నీటితో నిండుకుండలా ఉంటుంది కాబట్టి భవిష్యత్తునీ దృష్టిలో పెట్టుకొని దేవరకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ ఆలోచన చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో అగ్రికల్చర్ డిప్లమా కాలేజ్ ని ఏర్పాటు చేయించాలని నియోజకవర్గ అభివృద్ధికి దోహదపడుతుందని విద్యార్థులు కూడా వ్యవసాయ రంగంలో



అభివృద్ధి చెందుతారని ప్రభుత్వం చొరవ తీసుకొని అగ్రికల్చర్ డిప్లమాను ఏర్పాటు చేయాలని సిపిఐ పార్టీ మండల పక్షాన వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి,ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు,ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్,సిపిఐ గ్రామశాఖ కార్యదర్శి వంకేశ్వరం చక్రి,ఎనమల్ల గోపాల్ భయ్యా వెంకటయ్య,నూనె మల్లేష్,ఎనమల్ల శ్రీనివాసులు,నూనె నాగరాజు,గోరటి అలయ్య తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రభావిత ప్రాంతాలలో నీటి కష్టాలు.....? : మాజీ జెడ్పిటిసి పాల్వంచదుర్గ.

- నీటి ఎద్దడి సమాచారానికి చరవాణి ఎత్తని సివిల్ డీజీఎం...?
- ఉన్నతాధికారుల ఆదేశాలను భేఖాతర్ చేస్తున్న సింగరేణి అధికారులు...?

**జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 16.**



సింగరేణి ప్రభావిత గ్రామాల ప్రజలపై సవితి తల్లి ప్రేమ చూపిస్తున్న అధికారులపై పాల్వంచ దుర్గ ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది. తీవ్ర ఎండల కారణంగా సింగరేణి మణుగూరు కాలరీస్ ప్రభావిత గ్రామాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మాజీ జెడ్పిటిసి పాల్వంచ దుర్గ ఆరోపించారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ, ప్రభావిత ప్రాంతాలకు సరైన మంచినీటి సరఫరా చేయడంలో సింగరేణి అధికారులు, సివిల్ డిపార్ట్మెంట్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆమె మండిపడ్డారు. ప్రస్తుతం ఎండలు మండిపడుతున్న నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రమైందని, కానీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆమె విమర్శించారు. సింగరేణి సివిల్ డిపార్ట్మెంట్ అధికారులు, సూపర్వైజర్లు ఏ రోజు ఫోన్ చేసినా స్పందించకపోవడం బాధాకరమని తెలిపారు. ప్రజల సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, ఫోన్ కాల్స్‌కు స్పందించకుండా తప్పించుకుంటున్నారని ఆరోపించారు.

సింగరేణి డైరెక్టర్ గౌతమ్ ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం మధ్యాహ్నం సమయంలో అధికారులకు అందుబాటులో ఉండాల్సి ఉన్నా, మణుగూరులో ఆ ఆదేశాలు అమలులో లేవని ఆమె పేర్కొన్నారు. ప్రైవేట్ నంబర్ల నుంచి కాల్స్ వస్తే లిఫ్ట్ చేయడం లేదని సివిల్ డీజీఎం పై తగు చర్యలు తీసుకోవాలి ,ప్రజా సమస్యలపై నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. ఈ పరిస్థితిపై త్వరలోనే సింగరేణి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, చైర్మన్, డైరెక్టర్లకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తానని పాల్వంచ దుర్గ తెలిపారు. ప్రజలకు తక్షణమే మంచినీటి సౌకర్యం కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు.

# గ్రామ స్థాయిలో సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారం అందించే దిశగా అధికారులు కృషి.....

- ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం -- మండల సభల ప్రధాన ఉద్దేశం.....
- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.....

**మెదక్ జిల్లా, ప్రతినిధి, ఏప్రిల్ 16( జన సముద్రం న్యూస్):-**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మెదక్ జిల్లా కొల్చారం మండలం లో గురువారం మండల స్థాయి సమావేశం నిర్వహించారు.



ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ముఖ్య అతిథిగా హాజరై, జయ జయ హే తెలంగాణ రాష్ట్ర గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పథకాలను ప్రతి అర్హులైన లబ్ధిదారులకు చేరవేయడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామ స్థాయిలో సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారం అందించే దిశగా అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా తెలియజేయాలని, ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.



మండల సమావేశంలో లేవనెత్తిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజల నుండి వచ్చిన ప్రతి విజ్ఞప్తిని ప్రాధాన్యంగా పరిగణించి, నిర్ణీత కాలంలో పరిష్కారం చూపించాలని సూచించారు. గ్రామ స్థాయిలో ఎదురవుతున్న తాగునీరు, రహదారులు, విద్యుత్, ఇతర మౌలిక వసతుల సమస్యలను వెంటనే గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమర్థవంతమైన సేవలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

ప్రతి గ్రామంలో కనీసం పది మంది రైతులతో ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఆయిల్ పామ్ పంట ద్వారా రైతులకు అధిక ఆదాయం లభించే అవకాశాలు ఉన్నాయని, ప్రభుత్

# అశ్వారావుపేట లో భయంకరమైన రోడ్డు ప్రమాదం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జన సముద్రం న్యూస్.**



అశ్వరావుపేట నియోజకవర్గ కేంద్రమైన అశ్వరావుపేటలో గురువారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా ఒకరి పరిస్థితి విషమంగా ఉంది వివరాల ప్రకారం పట్టణంలోని కెమిలాడ్స్ సంస్థలోని పనిచేస్తున్న చిట్లూరి కృష్ణయ్య 57, కొవ్వాసి నాగరాజు 25, లు మరో ముగ్గురు కలిసి ట్రాక్టర్ పై పట్టణంలోని ఫ్యాక్టరీ వ్యర్థపదార్థాలు పోసే చోటుకు వెళుతుండగా స్థానిక తహసిల్దార్ కార్యాలయానికి సమీపంలో జాతీయ రహదారిపై ఎదురుగా వస్తున్న లారీ ఢీకొట్టడంతో సంఘటన స్థలంలో ఇద్దరు మృత్యువాత పడ్డారు. ట్రాక్టర్లో ప్రయాణం చేస్తున్న మరో ముగ్గురికి తీవ్ర గాయాలు అవ్వడంతో వారిని మెరుగైన వైద్యం కోసం ఖమ్మం హాస్పటల్ కు తరలించారు. ఈ సంఘటన పై సీఐ నాగరాజు ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

# మంజీరమ్మ పలకరింత...



రైతన్నల పులకరింత...!

**కొల్చారం, ఏప్రిల్ 16( జన సముద్రం న్యూస్):-**

సింగూరు జలాలు మంజీరా నది గుండా ప్రవహిస్తూ పొలాలకు ప్రాణం పోస్తున్న వేళ, కొల్చారం మండలం పైతర గ్రామం వద్ద రైతన్నలు ఆ జలసిరిని ఆహ్వానిస్తున్న దృశ్యం నిజంగా కళ్లు చెమర్చేలా ఉంది. సాక్షాత్తు ఆ గంగమ్మే తమ పొలాల్లోకి అమృతంలా వచ్చిందని భావించి, పైతర గ్రామ సర్పంచ్ రవితేజ, గ్రామ రైతన్నలు, గ్రామ ప్రజలు యువకులు ఆ నీటిని నెత్తిన చల్లుకోవడం మన సంస్కృతికి, వ్యవసాయంపై మనకున్న భక్తికి నిదర్శనం. ఈ సందర్భంగా పైతర గ్రామ సర్పంచ్ యాబన్నగారి రవితేజ రెడ్డి మాట్లాడుతూ

# ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలి : శంకర్ నాయక్


**రంగారెడ్డి జిల్లా న్యూస్ (జనసముద్రం )ఏప్రిల్ 16**



తెలంగాణ రాష్ట్రంలో ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని గిరిజన నాయకులు శంకర్ నాయక్ సూచించారు ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ మధ్యాహ్నం 12 గంటల నుంచి మూడు గంటల వరకు అవసరం అయితే తప్ప బయటకు రావద్దని వడగాల్పులు బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# బడుగు బలహీన వర్గాల ఛ మహిళా శ్రేయోభిలా షి, సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు గారికి ఘనంగా నివాళులు సమర్పించిన గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం.

**జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 16 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**



పెత్తందార్ల నిరంకుశ త్వంతో బడుగు బలహీన వర్గాలు, ముఖ్యంగా మహిళలు బ్రతుకుతెరువు కోసంఅనేక ఆటుపోట్లు ఎదుర్కొంటూ, పెత్తందార్ల కబంధ హస్తాలలో అనేక ఇబ్బందులు పడుతూ బ్రతుకుతెరువు కష్టంగా ఉన్న సమయంలో, అంటరానితనం వివక్షతో బడుగు బలహీనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమయంలో, కష్టజీవులకు అండగా తానున్నానని ముందుకు వచ్చి ప్రజల కోసం పెత్తందారులతో పోరాడిన మహనీయుడు, సంఘ సంస్కర్త స్వర్గీయ వీరేశలింగం పంతులుగారి జన్మ దినం సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు సమర్పిస్తున్నట్లు గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామావజల. రవికుమార్ తెలిపారు.

ముఖ్యంగా చిన్న వయసులో నే బాలికలకు తమకంటే అనేక సంవత్సరాలు పెద్దవారైన పురుషులతో బలవంతపు వివాహాలు జరిపించిన కారణంగా అనేక ఇబ్బందులు పడిన స్త్రీ జాతికి పునర్వివాహాల పేరుతో మహిళలకు అండగా నిలిచిన మహాత్ముడు వీరేశలింగం పంతులు గారికి జోహార్లు సమర్పిస్తున్నట్లు బ్రాహ్మణ సంఘ సభ్యులు తెలిపారు.

# సాయి పల్లవి బాలీవుడ్ ఎంట్రీ..ఏక్‌దిన్




స్టార్ బ్యూటీ సాయి పల్లవి బాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్న చిత్రం 'ఏక్ దిన్'. అమీర్ ఖాన్ కుమారుడు జునైద్ ఖాన్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ సినిమా మే 1న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ ట్రైలర్ చూస్తుంటే.. హీరోయిన్ (సాయి పల్లవి) ఇందులో ఒక అరుదైన వ్యాధితో బాధపడుతుంటుంది. అయితే తనను ప్రేమించిన హీరో (జునైద్) అమెతో ఒక్కరోజు అయిన ప్రేమతో గడపాలని కోరుకుంటాడు. అయితే ఆ ఒక్క రోజు వారి జీవితాలను ఎలా మార్చేసింది అనేది కథాంశం. తెలుగులో ఈ చిత్రం ఒక రోజు అనే పేరుతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమాకు సునీల్ పాండే దర్శకత్వం వహిస్తుండగా.. అమీర్ ఖాన్, మన్సూర్ ఖాన్, అపర్ణ పురోహిత్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. రామ్ సంపత్ సంగీతం అందిస్తున్నాడు. సాయి పల్లవి హిందీలో నటిస్తున్న మొదటి సినిమా కావడంతో ఈ చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి.

# 'తస్సాదియా'.. సమంత పాట అదిరిందయ్యా


'ఓ బేబీ' తర్వాత సమంత - దర్శకురాలు నందినీ రెడ్డి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రం 'మా ఇంటి బంగారం'. బాలీవుడ్ నటుడు గుల్షన్ దేవయ్య మరో కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రమోషన్స్‌లో భాగంగా తొలి పాట 'తస్సాదియా' లిరికల్ వీడియోను చిత్ర బృందం గురువారం విడుదల చేసింది. ఈ హుషారైన పాటను రెహమాన్ రాశారు. చిన్మయి, పుణ్యసెల్వ పాడారు. సంతోశ్ నారాయణన్ సంగీతం అందించారు. మే 15న ఈ మూవీ రిలీజ్ కానుంది.





# గాయపడిన వరుణ్‌తేజ్

కథానాయకుడు వరుణ్‌తేజ్ తన కొత్త చిత్రం 'బరి' కోసం సన్నద్ధమవుతూ మైదానంలో గాయపడ్డారు. మోకాలికి తీవ్రమైన గాయం కావడంతో, వెంటనే ఆయన్ని ఆస్పత్రికి తీసుకెళ్లగా వైద్యులు శస్త్రచికిత్స చేశారు. ఈ విషయాన్ని సామాజిక మాధ్యమాల ద్వారా వరుణ్‌తేజ్ సోదరి, 'బరి' చిత్ర నిర్మాత నిహారిక కొణిదెల బుధవారం వెల్లడించారు. వాలీబాల్ పోటీల నేపథ్యంలో సాగే కథతోనే 'బరి' తెరకెక్కుతోంది. ఇటీవలే ప్రారంభమైన ఆ సినిమా, త్వరలోనే సెట్స్‌పైకి వెళ్లనుండటంతో తన పాత్ర కోసం వరుణ్‌తేజ్ సిద్ధమవుతున్నారు. తర్ఫీదులో భాగంగా మైదానంలో వాలీబాల్ ఆడుతూ ఆయన గాయపడ్డారు. సోదరుడు వరుణ్‌తేజ్‌కు విజయవంతంగా శస్త్రచికిత్స పూర్తయిందని, ప్రస్తుతం వైద్య పర్యవేక్షణలో కోలుకుంటున్నారని నిహారిక కొణిదెల సామాజిక మాధ్యమాల్లో పేర్కొన్నారు.




# సందీప్ కిషన్ ...పవర్‌పేట

'పవర్ పేట'సినిమాపై గురువారం అధికారిక ప్రకటన వెలువడింది. సందీప్ కిషన్ హీరోగా ఈ చిత్రం తెరకెక్కనుంది. సందీప్ యాక్టింగ్ కెరీర్‌కు 16 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ కొత్త సినిమా పోస్టర్‌ను టీమ్ విడుదల చేసింది. చెస్ బోర్డుపై రక్తపు మరకలు, ఎర్ర గులాబీతో డిజైన్ చేసిన పోస్టర్ సినిమాపై ఆసక్తి రేకెత్తించేలా ఉంది. ప్రేమ, గౌరవం, రాజకీయం ప్రధానాంశాలుగా ఈ సినిమా తెరకెక్కనున్నట్లు అర్థమవుతోంది. కృష్ణచైతన్య దర్శకత్వం వహించే ఈ చిత్రానికి మణిశర్మ మ్యూజిక్ డైరెక్టర్. 70ఎంఎం ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డి నిర్మిస్తున్నారు. హీరోయిన్, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలోనే వెల్లడించనున్నారు. ఓ ప్రియా ప్రియా, చిన్నదాన నీకోసం (ఇష్క్), గుండెజారి గల్లంతయ్యిందే తదితర హిట్ పాటలను రాసిన కృష్ణ చైతన్య 'రౌడీ ఫెలో'తో దర్శకుడిగా మారిన సంగతి తెలిసిందే. తర్వాత 'ఛల్ మోహన్ రంగ', 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' తెరకెక్కించారు. ఎప్పటినుంచో 'పవర్ పేట'పై చర్చ నడుస్తోంది. చైతన్య ముందుగా ఈ సినిమాని నితిన్‌తో తెరకెక్కిస్తున్నట్లు గతంలో వార్తలొచ్చాయి. కానీ, అది కార్యరూపం దాల్చలేదు. ఈ క్రమంలో విశ్వక్‌సేన్ పేరు తెర పైకి వచ్చింది. దానిపైనా స్పష్టత రాకపోవడంతో.. సందీప్ కిషన్‌తో చేయనున్నారంటూ ఇటీవల ప్రచారం జరిగింది. ఎట్టకేలకు ఇప్పుడు అనౌన్స్‌మెంట్ వచ్చింది.



# తమన్నా పిటిషన్.. కొట్టివేసిన మద్రాస్ హైకోర్టు

'పవర్ సోప్స్' కంపెనీపై నటి తమన్నా దాఖలు చేసిన పిటిషన్‌ను మద్రాస్ హైకోర్టు కొట్టివేసింది. తన ఆరోపణలకు సంబంధించి నటి తగిన సాక్ష్యాలు చూపలేకపోవడంతో పిటిషన్‌ను న్యాయస్థానం తోసిపుచ్చింది.బ్రాండ్ ప్రమోషన్స్‌కు సంబంధించి తమన్నా, పవర్ సోప్స్ కంపెనీ మధ్య 2008లో ఒప్పందం కుదిరింది. 2009 అక్టోబరు వరకూ తమన్నా ఫొటోలతో పవర్ సోప్స్ ప్రచారం చేసుకోవడం అగ్రిమెంట్. అయితే ఒప్పందం గడువు ముగిసినప్పటికీ 2010- 2011 మధ్య సదరు సంస్థ తన ఇమేజ్‌లను అనధికారికంగా వినియోగించుకుందని తమన్నా ఆరోపించారు. ఇందుకుగానూ సంస్థ నుంచి రూ.కోటి నష్టపరిహారం డిమాండ్ చేస్తూ.. ఆ కంపెనీ తన ఫొటోలు వాడకుండా చేయాలంటూ తమన్నా ఇటీవల కోర్టును ఆశ్రయించారు. ఏకసభ్య ధర్మాసనం తీర్పును సవాలు చేస్తూ మరో పిటిషన్ వేశారు. సింగిల్ జడ్జి తీర్పును సమర్థిస్తూ పిటిషన్‌ను ద్విసభ్య ధర్మాసనం కొట్టివేసింది.


# కురుప్పులో త్రిషను ఒప్పించా

దర్శకుడు ఆర్జె బాలాజీ వెల్లడి

నటుడిగా ప్రేక్షకులకు వినోదం పంచిన ఆర్జే బాలాజీ దర్శకుడిగానూ విజయం అందుకున్న సంగతి తెలిసిందే. 'మూకుతి అమ్మన్' (అమ్మోరు తల్లి), 'వీట్ల విశేషం' తర్వాత ఆయన తెరకెక్కించిన చిత్రం 'కరుప్పు'. తెలుగు టైటిల్ 'వీరభద్రుడు' సూర్య హీరోగా నటించిన ఈ సినిమా మే 14న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న బాలాజీ.. ఈ మూవీ హీరోయిన్, సంగీత దర్శకుడి ఎంపిక గురించి ప్రత్యేకంగా మాట్లాడారు. నేను గతంలో త్రిషతో ఓ సినిమా చేయాలని అనుకున్నా. కానీ, అది సాధ్యపడలేదు. అందుకే 'కరుప్పు' కోసం సంప్రదించా. స్క్రిప్టు వినగానే ఆమెకు బాగా నచ్చడమే కాక, కథానాయిక పాత్రనూ ఇష్టపడటంతో నటించేందుకు ఆమె అంగీకరించారు. తన క్యారెక్టర్‌కు సంబంధించిన షూటింగ్ పూర్తయినా.. మాతో కలిసి సెట్‌కు వచ్చేవారు. 'ఆరు' తర్వాత 22 ఏళ్లకు మళ్లీ సూర్య- త్రిష కలిసి ఈ మూవీలో నటించారని పేర్కొన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ గురించి మాట్లాడుతూ.. 'మూకుతి అమ్మన్' విడుదలయ్యాక నేను, ఏఆర్ రెహమాన్ మీట్ అయ్యాం. ఆ సమయంలోనే మేం కలిసి వర్క్ చేయాలని అనుకున్నాం. కొన్నాళ్ల విరామం తర్వాత 'కరుప్పు' కోసం ఆయన్ను కలిశా. వ్యక్తిగత కారణాల వల్ల ఈ సినిమాకి పని చేయలేకపోయారు. 'ఈ చిత్రానికి నేను పూర్తిస్థాయిలో వర్క్ చేయగలనని అనుకోవడం లేదు. పైగా సినిమా షూటింగ్ మొదలైంది. ఇప్పుడేం చేద్దాం' అని ఆయన అంటుంటే నాకు బాధ కలిగింది. అప్పటికే ఓ పాట అత్యవసరం కావడంతో.. సాయి అభ్యంకర్‌ను తీసుకున్నా' అని తెలిపారు.

# స్వయంభూ నుంచి రారా ధీవర పాట ప్రోమో విడుదల

టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ సిద్దార్థ్ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న పీరియడ్ యాక్షన్ డ్రామా 'స్వయంభూ'. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన రాగా, ఇప్పుడు ఈ చిత్రం మ్యూజికల్ ప్రయాణాన్ని ప్రారంభించేందుకు సిద్ధమైంది చిత్రయూనిట్. ఇందులో భాగంగా ఈ సినిమాలోని మొదటి పాట 'రా రా ధీవర' పాటకి సంబంధించిన ప్రోమోను విడుదల చేసింది. దీనికి సంబంధించిన ఫుల్ పాటను ఈరోజు సాయంత్రం 6.03 గంటలకు విడుదల చేయబోతున్నట్లు తెలిపింది. ఒక యోధుడి స్ఫూర్తిని చాటిచెప్పే విధంగా సాగే ఈ గీతం ప్రేక్షకులను ఆకట్టుకోనుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో పిక్సెల్ స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో నిఖిల్ సరసన సంయుక్త మీనన్, నభా నటేష్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కేజీఎఫ్ ఫేమ్ రవి బస్రూర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఈ వేసవిలో 'స్వయంభూ' వెండితెరపై భారీ స్థాయిలో సందడి చేయనుంది.



## ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ప్రత్యేక అధికారి త్రిశూలపాణి

**మొగల్తూరు ఏప్రిల్ 16 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

ఈ వేసవి కాలం లో అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్న నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలి వేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని మొగల్తూరు గ్రామ ప్రత్యేక అధికారి,ఎంపీడీవో సిహెచ్ త్రిశూలపాణి అన్నారు. గురువారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు మొగల్తూరు సబ్ రిజిస్టర్ కార్యాలయం నందు రైతు సేవా కేంద్రం ఆవరణలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు.

చలి వేంద్రానికి ప్రతిరోజు 5 లీటర్లు పెరుగు ఏర్పాటు చేస్తున్నట్లు మొగల్తూరు సబ్ రిజిస్టర్ ఎస్ శ్రీనివాస్ ప్రకటించారు.

ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి త్రిశూలపాణి మొగల్తూరు సబ్ రిజిస్టర్ శ్రీనివాస్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మొగల్తూరు మండలం డిప్యూటీ ఎంపీడీవో మేడిద నవీన్ కిరణ్,మొగల్తూరు గ్రామ



పంచాయతీ కార్యదర్శి బొండాడ పరమానందరావు, మొగల్తూరు జల సంఘం ఉపాధ్యక్షుడు ముక్కు పుల్లయ్య నాయుడు, మొగల్తూరు గ్రామ పంచాయితీ మాజీ ఉపసర్పంచ్ బొన్నం నాగలక్ష్మి నరసింహారావు, దూది బాబు, మెండే రాజేష్ కుమార్, దేశంశెట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. తొలుతగా మొగల్తూరు పాత కాలవ సెంటర్ బస్ షెల్టర్, మొగల్తూరు గాంధీ బొమ్మ సెంటర్ బస్ షెల్టర్ నందు కూడా చలి వేంద్రాలని ప్రత్యేక అధికారి సిహెచ్ త్రిశూలపాణి ప్రారంభించారు.

## కరెంట్ షాక్ తో వ్యక్తి మృతి



బాలబోయిన శంకర్ (ఫైల్ ఫొటో)



సంఘటనా స్థలంలో పడిఉన్న శంకర్ మృతదేహం

**జనసముద్రంన్యూస్, దుర్గి మండలం, ఏప్రిల్ 16;**

విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి చెందిన సంఘటన పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలంలోని పోలేపల్లి గ్రామంలో గురువారం జరిగింది. వివరాల్లోకి వెళితే.. పోలేపల్లి గ్రామానికి చెందిన బాలబోయిన శంకర్(45) పొలం పనులు నిమిత్తం పొలానికి వెళ్లగా ట్రాన్స్ ఫార్మర్ వద్ద ప్రమాదవశాత్తు కెవి లైన్ కరెంట్ తీగ తగిలి అక్కడిక్కడే మరణించాడు. దీంతో పోలేపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆయనకు ఒక కుమారుడు,ఒక కుమార్తె ఉన్నారు. అతని మరణం తో కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయింది.

## ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి తో కలిసి పాల్గొన్న అంజయ్య



**జనసముద్రంన్యూస్, కారంపూడి, ఏప్రిల్ 16;**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజాదర్బార్ గురువారం కారంపూడి పట్టణంలోని స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ నందు నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమం లో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి తో పాటు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య కలిసి పాల్గొని ప్రజలు అందించిన అర్జీలను స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఒంటిమిట్టలో అక్రమ మద్యం పట్టివేత

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 16:**

ఒంటిమిట్ట మండల పరిధిలోని మండపం పల్లి గ్రామపంచాయతీ లోని కోనరాచపల్లి లో అక్రమంగా విక్రయిస్తున్న మధ్యాన్ని స్వాధీశం స్వాధీనం చేసుకున్నట్లు మంగళవారం ఒంటిమిట్టసబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు తెలిపారు.

ఆయన తెలిపిన వివరాల మేరకు తమకు వచ్చిన ఖచ్చితమైన సమాచారం మేరకు కోనరాజు పల్లెలో రమేష్ అనే వ్యక్తి అక్రమ మద్యాన్ని విక్రయిస్తుండగా దాడులు చేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ దాడుల్లో 180





ML 12 బాటలను స్వాధీనం చేసుకున్నారు రమేష్ పై కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కార బాధ్యత అధికారులదే..!

## -కారంపూడి ప్రజా దర్బార్ కార్యక్రమంలో జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**జనసముద్రంన్యూస్, కారంపూడి, ఏప్రిల్ 16:**

ప్రజా సమస్యల పరిష్కార బాధ్యత అధికారులుదేనని మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచించారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఆయన పాల్గొని, ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాథమిక దశలోనే ప్రజా సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించేలా చర్యలను అధికారులు చేపట్టాలని కోరారు. ప్రతివారం అధికారులు నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమంలో వచ్చే అర్జీలను శాఖల వారీగా విభజించి, పరిష్కార మార్గాలు చూపించాలని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు వారంలో ఒకరోజు ప్రజల కోసం ప్రజాదర్బార్ నిర్వహిస్తామని ఆయన చెప్పారు. ప్రజాదర్బార్ కార్యక్రమంలో రెవెన్యూ, పింఛన్ల మంజూరు, భూ తగాదాలు, అధికారుల నిర్లక్ష్య వైఖరి వంటి వాటిపైన ఎమ్మెల్యేకు ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి అధికారులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వడదెబ్బపై అప్రమత్తం.. ఓ ఆర్ ఎస్ పంపిణీ



**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఏప్రియల్ 16/జనసముద్రంన్యూస్ :**

వేసవి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో మండలంలోని ఇనుగంటివారిపేట గ్రామంలో విలేజ్ హెల్త్ క్లినిక్ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటింటికీ తిరుగుతూ ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం వేళ బయటకు రావద్దు. బయటకు వెళ్తే కాటన్ దుస్తులు, టోపీ లేదా రుమాలు ధరించాలని, డీహైడ్రేషన్ బారిన పడకుండా తరచూ నీరు, ఓఆర్ఎస్ ద్రావణం తీసుకోవాలని,ఉపాధి పనులకు వెళ్లేవారు మధ్యమధ్యలో నీడలో విశ్రాంతి తీసుకోవాలని , తల తిరగడం, వాంతులు, ఛాతి నొప్పి వంటి వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని, ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు వహించాలని ఎం ఎల్ హెచ్ పి కృష్ణవేణి సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన శివ పెంటపాటి, హెల్త్ అసిస్టెంట్ నగేష్ బాబు, ఏఎన్ఎం బుజ్జమ్మ, ఆశా మణి కుమారి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై అనుచిత వాక్యలు చేస్తే సాహించేది లేదు నరసాపురం ఎమ్మెల్యే నాయకర్

**నరసాపురం ఏప్రిల్ 16 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

నరసాపురం జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత చైతన్య యువజన పార్టీ బి సి వై కు చెందిన శ్రీనివాస్ యాదవ్ ఎన్డీఏ ప్రభుత్వం, ముఖ్యంగా జనసేన పార్టీ మరియు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గురించి చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ తీవ్రంగా ఖండించారు. ఎన్డీఏ ప్రభుత్వంలో బీసీలకు సరైన గుర్తింపు లేదని చేసిన ఆరోపణలపై స్పందించిన ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, నేను కూడా ఒక బీసీ సామాజికవర్గం నుండి వచ్చిన వాడినే. కూటమి ప్రభుత్వంలో బీసీలతో పాటు అన్ని సామాజికవర్గాలకు సమాన హక్కులు, తగిన గౌరవం కల్పిస్తున్నాం అని స్పష్టం



చేశారు. రాజకీయ స్వలాభం కోసం తప్పుడు ప్రచారాలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించడం మానుకోవాలని హెచ్చరించారు.

అసత్య ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదని, రాజకీయాల్లో ఒక హద్దు ఉండాలని అన్నారు. ఇకపై ఇటువంటి అనుచిత వ్యాఖ్యలు చేయకుండా మాటలను అదుపులో పెట్టుకుని వ్యవహరించాలని శ్రీనివాస్ యాదవ్‌కు సూచించారు.

ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలో ఉండటంతో ప్రజాస్వామ్య పరిరక్షణతో ప్రతి ఒక్కరికీ తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తపరచుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. అందుకే భారత చైతన్య యువజన పార్టీ నాయకుడు రామచంద్ర యాదవ్ 2026 ఏప్రిల్ 11న మంగళగిరిలో బీసీ ధర్మ దీక్ష నిర్వహించగలిగారని తెలిపారు. ఇలాంటి ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని విమర్శించడం ఆశ్చర్యకరమని అన్నారు. ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, తప్పుడు ఆరోపణలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి బిజేపి నాయకులు కార్యకర్తలు వీరమహిళలు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పీజీ కోర్సులపై అవగాహన కార్యక్రమం ఏపీఆర్డీసీ నాగార్జునసాగర్‌లో నిర్వహణ

**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 16**

నాగార్జునసాగర్‌లోని ఏ.పి. రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్ (ఝూ=ణజ)లో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని "కెరీర్ గైడెన్స్ ప్రోగ్రామ్"లో భాగంగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పీజీ కోర్సులపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ప్రముఖ అధ్యాపకులు డా. వి. దివ్య తేజో మూర్తి, డా. ఆర్.వి.ఎస్.ఎస్.ఎన్. రవి కుమార్, డా. కె. శశిధర్, డా. ఎం. గాలయ్య హాజరై విద్యార్థులకు విలువైన సూచనలు అందించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉన్నత విద్యకు ప్రాధాన్యత మరింత





విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న డా. వి. దివ్య తేజో మూర్తి

పెరిగిందని, పీజీ కోర్సులు విద్యార్థుల జ్ఞానం, నైపుణ్యాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో అందుబాటులో ఉన్న వివిధ పీజీ కోర్సులు, ప్రవేశ విధానం, అర్హతలు, ఉపాధి అవకాశాల గురించి సవివరంగా తెలియజేశారు.

విద్యార్థులు తమ ఆసక్తులు, సామర్థ్యాలను గుర్తించి సరైన కోర్సును ఎంపిక చేసుకోవాలని సూచించారు. అలాగే ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో లభించే ఉద్యోగ అవకాశాలు, పరిశోధన రంగంలో ఉన్న అవకాశాలపై కూడా అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో కాలేజీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా నిర్వాహకులు అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంటర్ ఫలితాల్లో నారాయణ విద్యార్థుల అద్భుత ప్రతిభ

### - రాష్ట్ర స్థాయి ఉత్తమ ఫలితాలతో నారాయణ ప్రభంజనం

**నెల్లూరు, ఏప్రిల్ 16, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించిన జిఎం వేమిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి గురువారం విలేకరులతో మాట్లాడుతూ

విజయభాస్కర్ బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్ ప్రధమ, ద్వితీయ సంవత్సర పరిక్షా ఫలితాల్లో నారాయణ విద్యార్థులు విజయదుందుభి మ్రోగించారు. నెల్లూరు నారాయణ ఎంపీసీ, బైపీసీ విభాగాల్లో రాష్ట్రస్థాయి ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో మన్నే సహస్ర దీక్షిత రెడ్డి H.T (2618120606) 470 కి గాను 467 మార్కులు సాధించగా,పెంచలజశ్విత(H.T.NO-2618115627) 467, మనోజ్ఞ (2618120778) 467, మెదూరు ముని సుశాంక్ (2618124494) 467, గండవరపు పూర్వి కాక్షయ (2618119545) 467, వై మోక్షిత లక్ష్మి (2618114957) 467, జి వైష్ణవి (2618133045) 467, సాత్విక్ రెడ్డి (2618118096) 467 మార్కులు సాధించారు.

అలాగే బైపీసీ విభాగంలో ఎస్ డి నిశాంత్ (2618124085) 451/455 మార్కులు సాధించగా, వి లక్ష్మీ ప్రణీత (2618130527) 451 మార్కులు, ఎన్ జవేరి లాస్య (261811544 4) 451మార్కులు, కే వసుధ హర్షిని (2618127766) 451 మార్కులు సాధించారు. సీనియర్ ఎంపీసీ విభాగంలో దివ్య ముత్యాల (2 6 1 8 2 3 2 0 3 0) 992 /1000 సాధించగా, కే కావ్య హరి (2619210912) 991 మార్కులు, జి నాగ హేమంత్ (2618218118) 991 మార్కులు, నాగలక్ష్మి సువిధ (2618215417) 991 మార్కులు సాధించగా సీనియర్ బైపీసీ విభాగంలో దేవ హర్షిని పులిచెర్ల (2619210102) 989 మార్కులు సాధించగా,సయ్యద్‌కహిషాతభసుం(2618214276) 989 మార్కులు సాధించారు.

సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో 1000/992,





బైపీసీ విభాగంలో 989 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో తిరుగులేని విజయాన్ని సొంతం చేసుకున్నారు.

జూనియర్ ఎంపీసీలో 467 మార్కులు 8 మంది విద్యార్థులు సాధించగా 466 మార్కులు 29 మంది 465 మార్కులు 63 మంది 464 మార్కులు 94 మంది విద్యార్థులు 460 పైన 540 మంది విద్యార్థులు సాధించారు. అలాగే జూనియర్ ఇంటర్ బైపీసీ విభాగంలో 451 మార్కులు నలుగురు సాధించగా 450 మార్కులు 14 మంది సాధించి విజేతలుగా నిలిచారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో 990 కి పైన 13 మంది విద్యార్థులు, బైపిసి విభాగంలో 985 పైన 10 మంది విద్యార్థులు సాధించారు.

ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది లాగానే ఈ ఏడాది కూడా నారాయణ విద్యార్థులు ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షా ఫలితాలలో అద్భుత విజయాలు సాధించారన్నారు. నారాయణ విద్యాసంస్థల్లో... మారుతున్న సిలబస్ , నూతన విద్యా విధానాలకు, అనుగుణంగా బోధనా పద్ధతులను అవలంబిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. మెరుగైన ఫలితాల కోసం విద్యార్థులకు వారాంతపు పరీక్షలు నిర్వహించి ఎప్పటికప్పుడు తల్లిదండ్రులను సంప్రదిస్తూ వారి సూచనలతో నారాయణ అధ్యాపక బృందం నిరంతరం శ్రమిస్తుంది అన్నారు.సాధారణ విద్యార్థి ని సైతం అత్యుత్తమ విద్యార్థిగా తీర్చిదిద్దడంలో నారాయణ ప్రత్యేకతను చాటుతుందన్నారు.

నారాయణ సూక్ష్మ విద్యాప్రణాళికలతో ఏ ఏడాదికి ఆ ఏడాది నూతన బోధనా పద్ధతులను అవలంబిస్తూ ఘన విజయాలను సొంతం చేసుకుంటున్నామని విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. అనంతరం డీన్ రాయుడు మాట్లాడుతూ నారాయణ అధ్యాపక బృందం నిరంతర కృషితో ఇంతటి ఘన విజయాలను సొంతం చేసుకోవడం జరిగిందన్నారు. లక్షలాది మంది విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు నారాయణ విద్యాసంస్థలు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటాయని తెలిపారు. ప్రతి ఏడాది ఇంటర్ ఫలితాలలో నారాయణ విద్యార్థుల విజయ పరంపర కొనసాగుతూనే ఉంటుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్, డీన్స్ , ఏజీఎంలు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నాలుగు లైన్ల రహదారిని కేవలం వాహనాల రాకపోకలకు మాత్రమే ఉపయోగించాలి : సీఐ మూర్తి

**తూర్పుగోదావరి/ సీతానగరం/ఏప్రియల్ 16/జనసముద్రం న్యూస్ :**

కాతేరు నుండి సీతానగరం వరకు గల ప్రధాన రహదారి కేవలం వాహన రాకపోకలకు మాత్రమే ఉపయోగించాలని సిఐ ఎస్ వి వి ఎస్ మూర్తి మీడియా సమావేశంలో తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన రహదారిపై వరి మొక్కజొన్న వంటి వ్యవసాయ ఆరబోత కేంద్రాలుగా రోడ్డున ఉపయోగించుకోవడం ద్వారా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, అలాగే రోడ్డుపై ఇటువంటి వాహనాలు నిలుపుదల చేయకుడదని, రోడ్డుపై ఆక్రమణలు మరియు భవన నిర్మాణం కోసం ఇసుక, కంకర, ఇటుకలు వంటివి ఉంచరాదని, అలాగే ఫంక్షన్ల కోసం రోడ్లను బ్లాక్ చేయడం వంటివి చేసిన ఎడల కఠిన చర్యలు



మీడియాతో మాట్లాడుతున్న సీఐ మూర్తి

తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

హైవే రోడ్డును బ్లాక్ చేయడం చట్టవిరుద్ధం. దీనికి ప్రధానంగా ఐపీసీ సెక్షన్ 341 మరియు ఐపీసీ 143/147 వర్తిస్తాయి. నేషనల్ హైవే యాక్ట్ 1956 సెక్షన్ 8బి ప్రకారం నష్టం కలిగిస్తే శిక్ష పడుతుంది. ఇది అంశంపై మండల అధికార యంత్రాంగం



రోడ్ల విషయంపై చర్చిస్తున్న మండల అధికారులు

గురువారం ప్రత్యేక సమావేశమై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం భారతి, ఎమ్మార్వో అంకం శ్రీనివాస్, డిప్యూటీ ఎంపీడీవో కె వి ఎస్ ఎస్ మూర్తి, ఎంవి రెడ్డి, ఆర్ అండ్ బి ఏ ఈ వీరబాబు, ఎస్ఐ వినయ్ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# ద్వితీయ ఇంటర్ ఫలితాల్లో 93.90 శాతం ఉత్తీర్ణత..

## బైపీసీ విద్యార్థి కె.జస్వంత్ రాజ్ కు 985 మార్కులు










**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా , ఏప్రిల్ 16**

విజయపురిసౌత్: ద్వితీయ ఇంటర్ ఫలితాల్లో స్థానిక ఏపీఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు 93.90 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ సరోజిని తెలిపారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ
ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలకు మొత్తం 164 మంది విద్యార్థులు హాజరవగా 154 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.ద్వితీయ సంవత్సరం బైపీసీ విద్యార్థి కె.జస్వంత్ రాజ్ 985 మార్కులు సాధించినట్లు తెలిపారు.
ఎంపీసీ విద్యార్థి పెట్లూరు శివ సుజిత్ 983 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు.
ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ సరోజిని అభినందించారు. అలాగే స్థానిక డా.బీఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 92.64 శాతం విద్యార్థినులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ వాణి రాణి తెలిపారు.మొత్తం 68 మంది విద్యార్థినులు పరీక్ష కు హాజరవగా 63 మంది విద్యార్థినులు ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు.ఇంటర్ ద్వితీయ సంవత్సరం లో బైపీసీ విద్యార్థినిలు విక్టోరియా రాణి,శ్రావణ సంధ్య లు 959 మార్కులు చొప్పున
సాధించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్ అభినందించారు.

# ప్రభుత్వ బడిలోనే విద్యార్థులను చేర్పించి,ఊరి బడిని కాపాడాలని.

**(జన సముద్రం( నాయక్ )(రాజుపాలెం)**

మండల కేంద్రంలో ని ప్రాథమిక పాఠశాల విద్యార్థులు,ఉపాధ్యాయులు గురువారం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాలు ఎస్.లీలా వతి,బి.ఫణికుమార్ మాట్లాడుతూ గ్రామంలోని పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో తెలుగు మీడియం,ఇంగ్లీష్ మీడియంలో నాణ్యమైన విద్యను అందిస్తుంన్నామన్నారు, పుస్తకాలు, బ్యాగ్స్ తో పాటు ఉచిత భోజన సదుపాయం



ప్రభత్వం కల్పిస్తుందన్నరూ.

# అనుపాలెం నందు ఆరోగ్య శిబిరం డాక్టర్ ఆర్ శ్రీనివాస్




**(జనసముద్రం) (నాయక్ )(రాజుపాలెం):**

మండలం అనుపాలెం గ్రామం నందు పై అధికారుల ఎం శేఖర్ రాజు ప్రాంతీయ ఉపాసంచాలకులు ఆదేశానుసారం డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధుల పైన ఆరోగ్యం పైన అవగాహన సదస్సు మరియు వైద్య శిబిరం డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరోగ్యం పైన అందరూ అవగాహన కలిగి ఉండాలని వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత వాటి ప్రాముఖ్యత గురించి తెలియపరచి వేసవి కాలంలో వృద్ధులు గర్భిణీ స్త్రీలు పిల్లలు వడదెబ్బ, నీరసం నుంచి తప్పించుకోవడానికి ప్రతిరోజూ 3-4లీటర్ల నీరు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ, పండ్ల రసాలు తీసుకోవాలి. ఎండలో వెళ్లేటప్పుడు రుమాలు చున్నీ టోపీ గొడుగు కాటన్ దుస్తులు, సన్‌స్క్రీన్ లోషన్ వాడాలి, ఉదయము 10-5 సాయంత్రం గంటల మధ్య బయటకు వెళ్లకపోవడం ఉత్తమం. పుచ్చకాయ, దోసకాయ వంటి నీటి శాతం ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం ద్వారా శరీరాన్ని చల్లగా ఉంచుకోవచ్చు.

**ముఖ్యమైన వేసవి జాగ్రత్తలు:**

హైడ్రేషన్: దాహం వేయకపోయినా తరచుగా నీరు తాగాలి, నిమ్మరసం, కొబ్బరి నీరు, సబ్జనీరు రాగి జావా సంకటి మజ్జిగ మరియు ఒక గ్లాస్ నీటిలో నిమ్మకాయ రసం చిటికెడు ఉప్పు కొంచెం కండ చక్కెర కలుపుకొని త్రాగవలెను
ఆహారపు అలవాట్లు: సులభంగా అరిగే, తేలికపాటి ఆహారం తినాలి. పుచ్చకాయ, కర్బూజా, దోసకాయ వంటి జలశాతం ఉన్న పండ్లను ఆహారంలో చేర్చుకోవాలి.
వస్త్రధారణ: లేత రంగులో ఉండే కాటన్ దుస్తులు ధరించాలి.
ఎండలో జాగ్రత్తలు: అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం ఎండలో బయటకు వెళ్లకూడదు. బయటకు వెళ్లేటప్పుడు టోపీ, సన్ గ్లాసెస్ (కళ్లద్దాలు), సన్ స్క్రీన్ లోషన్ వాడాలి.
శారీరక శ్రమ: ఎండలో కఠినమైన వ్యాయామాలు, పనులు చేయకూడదు.
ఇంటి వాతావరణం: ఇల్లు, ఆఫీసులను చల్లగా ఉంచుకోవాలి.
వడదెబ్బ లక్షణాలు (తలతిరగడం, నీరసం) కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. అని తెలియపరచి గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి దీర్ఘకాలిక వ్యాధులకు తరుణ వ్యాధులకు ఆయుష్ మందులను గ్రామ పెద్దలు మరియు కూటమి నాయకులు శివరత్నకుమార్ .సంజీవ .తోట నరసయ్య. నరసింహారావు వెంకటేశ్వర్లు రాజ్యం అక్క ఏఎన్ఎం లక్ష్మీ తిరుపతమ్మ ఆశ సామ్రాజ్యం ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఎస్ లక్ష్మీనారాయణ కాంపౌండర్ ఆయుష్ సిబ్బంది మరియు గ్రామ పెద్దలు షేక్ పెద్దాకర్మిల్లా అంచుల శ్రీనివాస్. కృష్ణారెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు

# అత్యంత భారీ భద్రత ఏర్పాట్లు నడుమ చిన్న వెంకన్న హుండీ లెక్కింపు.

## ఆదాయం రూ. 1.70 కోట్లు.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**ఏప్రిల్ 16 ద్వారకాతిరుమల ప్రతినిధి.**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి హుండీ ఆదాయం అధిక మొత్తంలో లభించింది.హుండీల ఆదాయాన్ని ఆలయ అధికారులు ప్రమోద కళ్యాణ మండపంలో అత్యంత భారీ భద్రత ఏర్పాట్లు నడుమ ఆలయ అధికారులు హుండీలను గురువారం తెరిచి లెక్కించారు.
గడిచిన 17 రోజులకు రూ.1,70,80,167/- బంగారం 0.116 గ్రాములు, వెండి 2.135 కేజీలు శ్రీవారి కానుకలుగా వచ్చాయన్నారు. చెల్లని పాత రూ.2000 (1 నోటు)పాత రూ.500 (3 నోట్లు) చెల్లని రూ. 3500/- నోట్లతో పాటు 6 పలు విదేశీ కరెన్సీలు వచ్చాయని ఈవో యర్రం శెట్టి .భద్రాజి తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్ట్ ఎండోమెంట్ ఆఫీసర్ కే. శ్రీనివాసు ఏఈవోలు, సూపరింటెండెంట్లు, ఆలయ సిబ్బంది , ద్వారకాతిరుమల ఏఎస్సై పోలీస్ సిబ్బంది,సేవాదళం తదితరులు పాల్గొన్నారు.



# భారీగా పెరిగిన ఒంటిమిట్ట కోదండ రాముని హుండీ ఆదాయం

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 16:**

రెండో అయోధ్యగా విరాజిల్లుతున్న ఒంటిమిట్ట కోదండ రామస్వామి ఉండి ఆదాయం భారీగా పెరిగింది ఉండి ఆదాయాన్ని గురువారం లెక్కించినట్లు ఆలయ టిటిడి ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ తెలిపారు మార్చి 18 నుండి ఏప్రిల్ 16వ తేదీ వరకు హుండీలో భక్తులు వేసిన కానుకలను లెక్కించినట్లు పేర్కొన్నారు ఈ లెక్కింపులో రూ 29,11005 భారీ ఆదాయం వచ్చినట్లు ఆయన వెల్లడించారు ఈ ఆదాయం గడచిన ఒక్క బ్రహ్మోత్సవాల నెల లో రావడం విశేషం.

# మావిగన్ వ్యాఖ్యలు జగన్ సైకోయిజానికి నిదర్శనం..!

## అమరావతి అభివృద్ధికి విఘాతం వైసీపీ..! ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**జనసముద్రంన్యూస్, కారంపూడి, ఏప్రిల్ 16:**

రాష్ట్రానికి పట్టిన చీడ జగన్ పెంచి పోషించే రప్పారప్పా మూక అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.
గురువారం స్థానిక ఎన్.ఎస్.పీ కాలనీ నందు దాదాపు రూ. 1 కోటి 60 లక్షల వ్యయంతో సుమారు 3 లక్షల 10 వేల లీటర్ల నీటి నిల్వ సామర్థ్యంతో ఉన్న రెండు వాటర్ ఒవర్ హెడ్ ట్యాంకుల నూతన నిర్మాణాలకు ఎమ్మెల్యే భూమి పూజ చేసి, శంకుస్థాపన చేశారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..**

మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాడిన జగన్.. మావిగన్ అంటూ కొత్త రాగం అందుకోవడం ఆయన సైకోయిజానికి అద్దం పడుతోందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో, రాజధాని ప్రాంతంలో శరవేగంగా జరుగుతున్న అభివృద్ధిని చూసి, నిద్రపట్టక వైసీపీ నేతలు విష చిమ్ముతున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం 22 నెలల్లోనే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి, లక్షల కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని



ఆయన చెప్పారు. యువతకు ఉపాధి మార్గం చూపే మెగా డీఎస్సీని అమలు చేయకుండా దాదాపు 100కు పైగా కోర్టుల్లో పిటిషన్లు వేయించిన దుర్మార్గుడు జగన్ అని విమర్శించారు.
కేంద్ర ప్రాయోజిత కార్యక్రమాల నిధులను దారి మళ్లించి, రాష్ట్ర అభివృద్ధిని గాలికొదిలేశారని ఆరోపించారు.
వరికపూడిశెల నిర్మాణం తన ఆశయమని, త్వరలో అన్నీ అనుమతులతో పనులు ప్రారంభిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఏడు దశాబ్దాలు గొంతెండుతున్న ఎగువ పల్నాడులోని మాచర్ల నియోజకవర్గానికి రూ.



800 కోట్లతో నిర్మిస్తున్న జల్ జీవన్ మిషన్ ప్రాజెక్ట్ ఒక వరం అని గుర్తు చేశారు. వచ్చే ఏడాది వేసవి నాటికి నియోజకవర్గంలో తాగునీటి ఎద్దడి అంటూ లేకుండా చూస్తామని భరోసా ఇచ్చారు. వందల కోట్లతో ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి పూర్తి చేశామని చెప్పుకొచ్చారు.
ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఆర్.డబ్ల్యూ.ఎస్ డీఈ గోపాల్ సింగ్ నాయక్, కారంపూడి ఏఈ నాగేశ్వరరావు, ప్రాజెక్ట్ ఏఈ నరేంద్రరెడ్డి,కూటమిపార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వీయ జనగణనను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

- ఈనెల 16 నుంచి 30 వరకు ఆన్‌లైన్‌లో 33 ప్రశ్నలు నమోదు చేసుకోవాలి
- స్వీయ జనగణనలో పాల్గొనాలని పిలుపు

**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 16:**

ప్రతి ఒక్కరు స్వీయ జనగణనలో పాల్గొనాలని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం గుంటూరు రోడ్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే స్వీయ జనగణన నమోదు చేసి ప్రారంభించారు.
దేశవ్యాప్తంగా 2027 జనగణన (సెన్సస్) తొలి దశ గృహ గణన (హౌస్ లిస్టింగ్ అండ్ హౌసింగ్ సెన్సస్) ప్రక్రియ డిజిటల్ రూపంలో మొదలైంది. ఆంధ్రప్రదేశ్‌లో స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్) సౌకర్యం ఈనెల 16 నుంచి 30 వరకు అందుబాటులో ఉంది. ప్రజలు se.census.gov.in పోర్టల్ ద్వారా మొబైల్ లేదా ల్యాప్‌టాప్‌లో స్వయంగా కుటుంబ వివరాలు నమోదు చేసుకోవచ్చు. ఇది దేశంలో తొలిసారి జరుగుతున్న పూర్తి డిజిటల్ జనగణన కార్యక్రమం.
గురువారం గుంటూరు రోడ్‌లోని నరసరావుపేట ఎమ్మెల్యే కార్యాలయం వద్ద రెవెన్యూ సిబ్బంది సమక్షంలో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు తన మొబైల్ ఫోన్‌లో స్వయంగాజనగణనవివరాలునమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ జనగణనలో పాల్గొనాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, విద్యావంతులు మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌ల ద్వారా సులభంగా వివరాలు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇది ఖచ్చితమైన డేటా సేకరణకు ఉపయోగపడుతుందని వివరించారు.

**జనగణనలో ఎన్ని ప్రశ్నలు? అవి ఏమిటి?**

జనగణన 2027 తొలి దశలో మొత్తం 33 ప్రశ్నలు ఉంటాయి. ఇవి భవనాల వివరాలు, ఇళ్ల నిర్మాణం,



కుటుంబ సభ్యుల సంఖ్య, మౌలిక సౌకర్యాలు (నీరు, విద్యుత్, టాయిలెట్, వంట), ఆస్తులు (టీవీ, ఇంటర్నెట్, వాహనాలు) వంటి అంశాలపై దృష్టి సారిస్తాయి. ఇవి గృహాల సామాజిక,ఆర్థిక స్థితిని అంచనా వేయడానికి ఉపయోగపడతాయి.

**పూర్తి జాబితా**

1. భవనం సంఖ్య (మున్సిపల్ లేదా స్థానిక అధికారం లేదా సెన్సస్ నంబర్).
2. సెన్సస్ ఇంటి సంఖ్య.
3. సెన్సస్ ఇంటి అంతస్తు ప్రధాన పదార్థం.
4. సెన్సస్ ఇంటి గోడల ప్రధాన పదార్థం.
5. సెన్సస్ ఇంటి పైకప్పు ప్రధాన పదార్థం.
6. సెన్సస్ ఇంటి ఉపయోగం.
7. సెన్సస్ ఇంటి స్థితి.
8. కుటుంబం సంఖ్య.
9. కుటుంబంలో సాధారణంగా నివసించే వ్యక్తుల మొత్తం సంఖ్య.
10. కుటుంబ అధిపతి పేరు.
11. కుటుంబ అధిపతి లింగం.
12. కుటుంబ అధిపతి ఎస్‌సి/ఎస్‌టి/ఇతరుల్లో ఏది.
13. సెన్సస్ ఇంటి యాజమాన్య స్థితి.
14. కుటుంబం వద్ద ఉన్న వసతి గదుల సంఖ్య.
15. కుటుంబంలో నివసించే వివాహిత జంటల సంఖ్య.
16. తాగునీటి ప్రధాన మూలం.
17. తాగునీటి మూలం అందుబాటు.
18. విద్యుత్ ప్రధాన మూలం.
19. టాయిలెట్ అందుబాటు.
20. టాయిలెట్ రకం.
21. వ్యర్థ నీటి నిష్కాసనం.
22. స్నాన సౌకర్యాల అందుబాటు.
23. వంటగది మరియు ఎల్‌పిజి/పిఎన్‌జి కనెక్షన్ అందుబాటు.
24. వంటకు ఉపయోగించే ప్రధాన ఇంధనం.
25. రేడియో/ట్రాన్సిస్టర్.
26. టెలివిజన్.
27. ఇంటర్నెట్ అందుబాటు.
28. ల్యాప్‌టాప్/కంప్యూటర్.
29. టెలిఫోన్/మొబైల్ ఫోన్/స్మార్ట్‌ఫోన్.
30. సైకిల్/స్కూటర్/మోటార్ సైకిల్/మోపెడ్.
31. కారు/జీప్/వ్యాన్.
32. కుటుంబంలో ప్రధానంగా తినే ధాన్యం.
33. మొబైల్ నంబర్ (సెన్సస్ సంబంధిత కమ్యూనికేషన్ కోసం మాత్రమే).

ఈ ప్రశ్నలన్నీ నమోదు చేసిన తర్వాత పోర్టల్‌లో సెల్ఫ్ ఎన్యూమరేషన్ ఐడీ వస్తుంది. మే 1 నుంచి 30 వరకు ఇంటికి వచ్చే గణకులు దీన్ని ధృవీకరించి డేటా అప్‌లోడ్ చేస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో ఈ దశలో సుమారు 1.08 లక్షల ఎన్యూమరేటర్లను నియమించారు.
ఎలా నమోదు చేసుకోవాలి?
- se.census.gov.in పోర్టల్‌కు వెళ్లి మొబైల్ నంబర్‌తో లాగిన్ అవ్వాలి.
- ఓటీపీ ధృవీకరించి, ఇంటి స్థానం మ్యాప్‌లో గుర్తించాలి.
- 33 ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి సబ్‌మిట్ చేయాలి.
- 15-20 నిమిషాల్లో పూర్తి చేయవచ్చు. 16 భాషల్లో అందుబాటు.

ప్రభుత్వం ఈ డేటాను గోప్యంగా ఉంచి, అభివృద్ధి ప్రణాళికలు, పథకాలు రూపొందించడానికి ఉపయోగిస్తుందని తెలిపింది. ప్రజలంతా ఈ స్వీయ గణనలో భాగస్వాములై, ఖచ్చితమైన జనాభా లెక్కలకు అధికారులకు సహకరించాలని కోరారు.

# టిడిపి మైనార్టీ నాయకుడు షేక్ ఆరిఫ్ ను ఘనంగా సన్మానించిన చిరు వ్యాపారులు

## వ్యాపారుల కు సంవత్సరం పాటు ఎటువంటి గెట్ రుసుము లేకుండా సొంత నిధులు అందించిన ఆరిఫ్

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 16**

అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డి పల్లె మండలం లక్కిరెడ్డి పల్లె పంచాయతీ గెట్ 151000 రూపాయలకు ఒక సంవత్సరం పాటు టిడిపి మైనార్టీ నాయకులు షేక్ ఆరిఫ్ తన సొంత నిధులు అందిస్తు చిరు వ్యాపారులు ఊరట కలిగించారు ఈ సందర్భంగా చిరు వ్యాపారులు, ఆటో డ్రైవర్లు టిడిపి నాయకులు షేక్ ఆరిఫ్ ఘనంగా సన్మానించారు
లక్కీరెడ్డిపల్లి మండలం పరిసర ప్రాంత పేద ప్రజలకు వాహనదారులకు చిరు వ్యాపారులకు గత కొద్ది సంవత్సరాల నుంచి వీరందరిని సొంత నిధులతోనే ఆదర్శంగా నిలుస్తున్నారు ఏ ఒకరు ఇబ్బంది పడకూడదు అనే ఉద్దేశంతో మైనార్టీ టిడిపి



నాయకులు అసెంబ్లీ జనరల్ సెక్రటరీ షేక్ ఆరిఫ్ ఈరోజు జరిగినటువంటి లక్కీరెడ్డిపల్లి పంచాయతీ బస్టాండ్ గేటును గత సంవత్సరం విధంగానే ఈ సంవత్సరం కూడా ఆరిఫ్ దక్కించుకోవడం చిరు వ్యాపారస్తులు వాహనాదారులందరూ సంతోషం హర్షం వ్యక్తం చేస్తు వారి మాటల్లో ఇలాంటి వ్యక్తి ఉండడంవల్ల మనమందరం భవిష్యత్తులో ఇంకా ముందుకు వెళ్ళొచ్చు మన బ్రతుకులు మన పిల్లల భవిష్యత్తు మెరుగుపడుతుందని మండలం ఇంకా అభివృద్ధి కార్యక్రమాల్లో ముందు అడుగులు వేస్తుందని మనకు చాలా నమ్మకం ఉంది అని చెప్పడం అయినది.ఇలాంటి వ్యక్తి మన మండలానికి స్ఫూర్తిదాయకంగా మారనున్నారు..
ఈ కార్యక్రమం లో హాస్పిటల్ కమిటి సభ్యులు వెంకట్రామరాజు, భాస్కర్ రెడ్డి,జె కె టైలర్,అమిర్, చింతకుంట పల్లె బాబు,సి కె పల్లె శ్రీను,అశోక్,మాజీ డీలర్ రామయ్య, తదితరులు పాల్గొన్నారు



# జనసముద్రం న్యూస్ విలేఖరులు కావలెను

ప్రతి అక్షరం జనం కోసం

http://www.janasamudram.com

జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..



జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

సంప్రదించండి..

9494184136

# ప్రజల భద్రతే లక్ష్యంగా.. పోలీసుల విస్తృత అవగాహన

## సైబర్ నేరాలు, రహదారి భద్రతపై ముమ్మర ప్రచారం.

**జనసముద్రం న్యూస్, మదనపల్లె, ఏప్రిల్ 16:**
ప్రజల భద్రత, నేరాల నియంత్రణే ధ్యేయంగా అన్నమయ్య జిల్లా పోలీసులు విస్తృత చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్,. ఆదేశాల మేరకు, గురువారం జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు, సిబ్బంది గ్రామాల్లో పర్యటించి ప్రజలకు వివిధ చట్టాలు, నిబంధనలపై అవగాహన కల్పించారు. ఒకవైపు స్నేహపూర్వక వాతావరణంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూనే, మరోవైపు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కొరడా ఝుళిపించారు.





మారుతున్న కాలానికి అనుగుణంగా పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. స్మార్ట్ ఫోన్ల వినియోగంలో జరిగే ఆన్లైన్ మోసాలు, ఓటీపీ ఫ్రాడ్స్ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను గ్రామస్థులతో మమేకమై వివరించారు. ముఖ్యంగా మహిళలు, చిన్నారుల రక్షణ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళా భద్రతా చట్టాలు, పోక్సో చట్టం తదితర అంశాలపై విస్తృత అవగాహన కల్పించారు.

రహదారి భద్రత ప్రాముఖ్యతను వివరిస్తూ వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై దిశానిర్దేశం చేశారు. మైనర్ల చేతికి వాహనాలు ఇవ్వడం వల్ల జరిగే అనర్థాలు, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రాణనష్టాన్ని వివరించారు. యువత పెడదారిన పడకుండా మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు.

అవగాహన కార్యక్రమాలతో పాటు నిబంధనల అమలులో పోలీసులు కఠినంగా వ్యవహరించారు. ప్రధాన కూడళ్లు, రహదారుల్లో ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. సరైన పత్రాలు లేకుండా, ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించి వాహనాలు నడుపుతున్న వారికి అక్కడికక్కడే ఈ–చలాన్లు విధించారు. ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ కోసమే ఈ చర్యలు చేపడుతున్నామని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా చట్టాలను గౌరవించాలని పోలీసు యంత్రాంగం విజ్ఞప్తి చేసింది.

# జగన్ కారు కూస్తే ఊరికినేది లేదు,



**- పరిస్థితులు వేరే విధంగా ఉంటాయి, జువ్వలదిన్నెలో హార్బర్ తెచ్చింది వెంకయ్య నాయుడు సహకారంతో చంద్రబాబు తెచ్చాడు. హార్బర్ టెండర్లు పిలుచుకొని కాంట్రాక్టర్లు చేసుకున్న పార్టీ మీది.**
**- పేపర్ కు రాయలేనంత మాటలతో, తూటలతో దూషించిన బి ఎల్ సి.**
**- శాసనమండలి సభ్యులు, నెల్లూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు.**

**నెల్లూరు, ఏప్రిల్ 16, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
నెల్లూరు నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో నెల్లూరు పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య,ఏపీ ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ ఛైర్మన్ డాక్టర్ జడ్ శివప్రసాద్,డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వర రావు యాదవ్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్,టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, చెంచల బాబు లతో కలిసి గురువారంశాసనమండలి సభ్యులు, నెల్లూరు జిల్లా టిడిపి అధ్యక్షులు బీద రవిచంద్ర విలేఖరుల సమావేశం నిర్వహించారు.

**ఈ సందర్భంగా బీద మాట్లాడుతూ.**

నెల రోజులుగా ఫిషింగ్ హార్బర్, కారైకల్ బోట్ల మాయం అంశాలపై వైస్సార్సీపీ నీచ రాజకీయాలు చేస్తున్నా...మత్స్యకార గ్రామాల సాంప్రదాయాలు, కట్టుబాట్లపై ఉన్న గౌరవంతో తెలుగుదేశం పార్టీ నేతలు స్పందించలేదు.

సాగర్ డిఫెన్స్ అకాడమీకి నారా లోకేష్ శంకుస్థాపన చేసి వెళ్ళాక అనేక అపోహలు, అనుమానాలు కల్పించి గందరగోళం సృష్టించేందుకు వైస్సార్సీపీ అనేక ప్రయత్నాలు చేస్తోందనీ.

నిన్న వైయస్ జగన్ జువ్వలదిన్నె హార్బర్ ప్రాంతానికి వచ్చి బోట్ల చోరీకి సంబంధించి బీద సోదరుల కాల్ డేటా అంటూ ఓ కాగితం చూపారు.

ఆ కాల్ డేటాలో అసలు ఏముందని జగన్ ను ప్రశ్నిస్తున్నా? జనవరి కి, సంక్రాంతికి శుభాకాంక్షలు చెప్పేందుకు చేసిన కాల్స్ తప్ప కొత్తగా ఏమున్నాయి ఆ కాల్ డేటా లో ?

ఆ గ్రామాన ఫిబ్రవరి 28 న, కొంతమంది కావలి వైస్సార్సీపీ నేతలు ఇతర రాష్ట్రాలను కేంద్రంగా చేసుకుని నడుపుతున్న క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ రాకెట్ పై జిల్లా ఎస్పీ ఆదేశాలతో పోలీసులు అరెస్టులు చేశారు.

గ్రామంలో తలెత్తిన సమస్యలతో ఎంపీకి, స్థానిక ఎమ్మెల్యేకు, నాకు ఫోన్ లు చేసి సమస్య పరిష్కరించాలని మత్స్యకారులు కోరారు.

అంతకుమించి ఏ సంభాషణ ఉంది ఆ ఫోన్ కాల్స్ లో?

మాజీ ముఖ్యమంత్రి కాల్ డేటా కాగితం చూపించి నోటికొచ్చినట్టు మాట్లాడి వెళ్లారు. లోకేష్, బీద సోదరులు కలిసి ఈ బోట్ల చోరీకి కుట్ర పన్నారని నిరాధార ఆరోపణలు చేశారు.

బోట్ల చోరీపై తక్షణమే విచారణ జరిపించాలని, ఇది తన పరువు ప్రతిష్టలకు సంబంధించిన విషయమని బీద మస్తాన్ రావు స్పష్టంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఇదివరకే కోరి ఉన్నారు.

మీ కుటుంబానికి ఊడిగం చేసి, తన అన్న ముఖ్యమంత్రి కావడానికి జీవితకాలం కష్టపడిన వైఎస్ వివేకానంద రెడ్డిని చంపినప్పుడు వచ్చిన తొలికాల్ మీ సతీమణి కి కాదా జగన్ ?

వైఎస్ వివేకానంద రెడ్డి చనిపోయినప్పుడు, వేకువజామున మొదటగా తెలిసింది మీకు, అజయ్ కల్లం రెడ్డి, ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు కే కదా జగన్? మా ఫోన్ కాల్స్ మీకు వచ్చిన కాల్స్ లాంటివి కాదులే జగన్ !

హార్బర్ లో రెండు సంవత్సరాలుగా పనిజరగడం లేదని జగన్ చెప్పారు.. మీ ఎంపీ, నెల్లూరు జిల్లా వైస్సార్సీపీ ఇన్చార్జ్ మేడా రఘునాథ్ రెడ్డి చేత పనులు ఎందుకు చేయించలేకపోయారు జగన్? చేయని పనులకు 2024 మార్చి నాటి వరకు మొత్తం దోచేశారు.

మీరంతా హార్బర్ లో ఊడ్చుకుపోతే పనులు మాత్రం మేము చేస్తున్నాం రోడ్లు లేవు, బ్రిడ్జిలు లేవు...మీ ఎంపీ మేడా రఘునాథరెడ్డి పనులు చేయకపోతే అందుకు కారణం మేమా జగన్?

2019 ఎన్నికల అప్పులు, నువ్వు ఇచ్చిన హార్బర్లలో విజిలెన్స్ విచారణకు కు సిద్ధమా జగన్? మీ ఎంపీ ఫిషింగ్ హార్బర్లను ఎలా నిర్మించారన్న విషయం పై విజిలెన్స్ ఎంక్వయిరీ కి సిద్ధమా?

1250 బోట్లు హార్బర్ కి తెచ్చేవాడివా జగన్ ! తెప్ప, వల, బోట్, మోపెడ్, సైకిల్, ఐస్ బాక్సులలో ఏ ఒక్కటైనా మత్స్యకారులకు ఇచ్చావా? నీకు చంద్రబాబు, లోకేష్ లకు వార్నింగ్ ఇచ్చే అర్హత ఉందా ?

మత్స్యకారులకు ఏదైనా చేశామని చెప్పుకునే హక్కు, ధైర్యం మాకుంది. మత్స్యకారులకు మేలు చేసి చూపించిన ఘనత నారా చంద్రబాబు నాయుడుకు ఉంది.

మత్సకారులకు ద్రోహం చేసిన కుటుంబం వైఎస్ కుటుంబం. నీ తండ్రి వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న ఐదేళ్లలో జువ్వలదిన్నెకు ఫిషింగ్ హార్బర్ శాంక్షన్ ఇవ్వలేదు.

2008లో సోనియాగాంధీ పోర్టును ప్రారంభిస్తే, తక్షణమే ప్రారంభం కావాల్సిన ఫిషింగ్ హార్బర్ ఎందుకు ప్రారంభం కాలేదు? అడ్డుకున్నది నాటి ముఖ్యమంత్రి, మీ తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాదా జగన్?

జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ను ఇచ్చింది చంద్రబాబు,సహకరించింది ముప్పవరపు వెంకయ్య నాయుడు, టీడీపీ తెచ్చిన హార్బర్లకు టెండర్లు పిలుచుకుని కాంట్రాక్టులు చేసుకున్న పార్టీ వైఎస్ఆర్సిపి.

మత్స్యకారులకు వైఎస్ కుటుంబం చేసిన ద్రోహం గడపగడపకు తిరిగి చెప్పగలం,మత్స్యకార గ్రామాల సాంప్రదాయాలు, కట్టుబాట్లను గౌరవించి నెల రోజులుగా మౌనంగా ఉన్నాం అని తెలిపారు.

# శవాల వద్ద ఆగని కాసుల కక్కుర్తి

**- విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో మహాప్రస్థానం నడిపే ఓ డ్రైవర్ చేతివాటం**
**- వేలల్లో డిమాండ్**
**- ఇవ్వకుంటే... బూతు పురాణం**
**- ఆసుపత్రిలో లక్షల కోట్ల స్కాం అంటూ డ్రైవరే దుష్ప్రచారం**
**- ప్రభుత్వాలు, అధికారులు పేదలకు చేస్తున్న సేవలు**
**- ఒకరిద్దరి చేతివాటంతో వ్యవస్థకు మాయని మచ్చ**
**- సామాజిక బాధ్యతగా పెన్ షాట్ తెలుగు దినపత్రిక ఫిర్యాదు**
**- బాధితులకు అండగా పెన్ షాట్ తెలుగు దినపత్రిక**

**విజయవాడ, జన సముద్రం ప్రతినిధి సురేష్ , ఏప్రిల్ 16:**
ఒకనాడు...నేను రాను తల్లో సర్కారు దవాఖానకు... అనేరీతిగాఉన్నప్పటికీ...రానురానుఅనేక మార్పులు.. చెరుపులు చోటుచేసుకుని... కార్పొరేట్ ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా... ప్రభుత్వ ఆసుపత్రులను పాలకులు తీర్చిదిద్దారు.

ఇటీవల కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లక్షలాది రూపాయలు నిధులు వెచ్చించి సొంతభవనాలు నిర్మించడంతోపాటు... అత్యాధునిక వైద్య పరికరాలను అందుబాటులోకి తెచ్చారు.


అనేక దీర్ఘకాలిక మరియు అత్యవసర వైద్య సేవలను కార్పొరేట్ స్థాయిలో పేదలకు తక్షణమే అందచేయగలుగుతున్నారు. అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించడంతో... సేవా భావంతో కొనసాగే వైద్యులు నిర్విరామంగా సకాలంలో వైద్య సేవలు అందిస్తూ... లక్షలాది మంది ప్రాణాలను రక్షిస్తున్నారు. ఈ వ్యవస్థ ఇంత సజావుగా సాగుతుంటే... విజయవాడ నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొంది, లేదా ఆసుపత్రికి వచ్చే మార్గంలో మృతి చెందడంతో... మృతదేహాలను మార్చురీకి తరలిస్తారు. అవసరం అయితే పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు మృతదేహాలను అప్పగిస్తారు. ఈ క్రమంలో మహాప్రస్థానం అనే వాహనంలో మృతదేహాన్ని కుటుంబ సభ్యుల వద్దకు నేరుగా ఉచితంగా అందజేసే కార్యక్రమం ప్రభుత్వం తలపెట్టింది. ఈ మేరకు సేవలు అందించాలి. అందుకోసం మహాప్రస్థానం వాహనం నడిపే డ్రైవర్లకు వేతనాలను సైతం ప్రభుత్వం అందచేస్తోంది. పేదలకు అందే ఈ ఉచిత సేవలలో ఎక్కడ ఎవ్వరు... డబ్బులు అడగకూడదని... ఎవరికి లంచం ఇవ్వకూడదని... పదే పదే చెబుతున్నారు.... అన్ని ప్రదేశాలలో నోటీసు బోర్డులు సైతం ప్రదర్శిస్తున్నారు.

ఇటీవల కాలంలో విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రి నుండి మహాప్రస్థానం వాహనంలో మృతదేహాలను తరలిస్తున్న డ్రైవర్ పృధ్వి గట్టిగా డిమాండ్ చేసి కనీసం మూడు వేల రూపాయలు ఇవ్వాలని అడుగుతుండడంతో మృతుని బంధువులు లబోదిబోమంటున్నారు. ఈ సేవను పూర్తిగా ఉచితమని, ఎవరికీ డబ్బులు ఇవ్వవద్దని విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ చెబుతున్నారనే విషయం పృధ్వితో చెప్పినప్పటికీ పెడచెవిన పెడుతున్నారు. పైపెచ్చు విజయవాడ ప్రభుత్వ




ఆసుపత్రిలో లక్షల కోట్ల రూపాయలు స్కాములు జరిగితే ప్రశ్నించలేని వాళ్ళు... మూడు వేలకే లంచాలు అంటారా... ఈ సర్వీస్ ఎవరు చేయరు... కచ్చితంగా డబ్బులు ఇవ్వాల్సిందే... అంటూ డిమాండ్ చేయడంతో... మృతుని కుటుంబ సభ్యులు బిత్తరపోవడం మినహా చేసేదిలేక చూస్తూ ఉండిపోయారు. పెన్ షాట్ తెలుగు దినపత్రిక ను ఈ విషయమై బాధిత కుటుంబ సభ్యులు సంప్రదించారు. సామాజిక బాధ్యతగా స్వీకరించి పెన్ షాట్ తెలుగు దినపత్రిక ఉమ్మడి కృష్ణాజిల్లా ప్రత్యేక ప్రతినిధి రెమల్లి రాజేష్ విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో ఫిర్యాదు చేశారు. మహాప్రస్థానం నడిపే డ్రైవర్ పృధ్విపై కఠిన చర్యలు తీసుకోవాలని... ఏ ఒక్క పేద కుటుంబం లంచాలు ఇచ్చే స్థితికి దిగజారకూడదని... ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల సేవలు సకాలంలో ఉచితంగానే అందించాలని కోరారు.

# వడదెబ్బతో ఉపాధి కూలి మృతి



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 16:**
ఒంటిమిట్ట మండలం సాలబాద్ లో ఉపాధి పనులకు వెళ్లిన బాలరాజు రంగరాజు (70) వడదెబ్బతో గురువారం మృతి చెందాడు ఈనెల 11వ తేదీన కాలువ పని చేస్తుండగా ఎండ తీవ్రతకు ఆయన సొమ్మసిల్లి పడిపోయారు. తోటి కూలీలు వెంటనే ఆయనను కడప రిమ్స్ కు తరలించి చికిత్స చేయించారు. కాగా మెరుగైన చికిత్స నిమిత్తం ఆయనను తిరుపతి తరలించారు అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు ఏపీవో శివశంకర్ రెడ్డి తెలిపారు

# సీతారాంపురం స్వర్ణాంధ్ర ఘటనపై కేసు నమోదు

## డిఎస్పి సుధాకర్




**మొగల్తూరు ఏప్రిల్ 16 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**
మొగల్తూరు పోలీస్ స్టేషన్ పరిధి సీతారాంపురం స్వర్ణాంధ్ర కాలేజీ నందు జరిగిన ర్యాలీ ఘటనపై కేసు నమోదు చేశామని నరసాపురం డి.ఎస్.పి సుధాకర్ ఒక ప్రకటనలో విలేకరులకు తెలిపారు. ఈ ఘటనపై సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు హెచ్చరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా పోస్టులు పెడితే ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరిక జారీ చేశారు. ప్రజలు అసత్య ప్రచారాలు నమ్మవద్దని సోషల్ మీడియా పోస్టుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

# నేత్ర పర్వంగా శివయ్య గ్రామోత్సవం.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 16 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉపాలయమైన క్షేత్రపాలకునిగా విరాజిల్లుతున్న శ్రీ భ్రమరాంబమల్లేశ్వర స్వామి వారి మాస శివరాత్రి సందర్భంగా స్వామివారి గ్రామోత్సవం నేత్రపర్వంగా గురువారం రాత్రి జరిగింది. ముందుగా ఆలయ అర్చకులు స్వామి, అమ్మవార్లను నంది వాహనంపై కొలువు దీర్చి విశేష పుష్పలంకారాలు చేసి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి హారతి ఇచ్చి గ్రామోత్సవాన్ని ప్రారంభించారు. క్షేత్ర పురవీధుల్లో స్వామివారి గ్రామోత్సవం కనుల పండువగా జరిగింది. ముందుగా ఉదయం గర్భాలయంలో కొలువై ఉన్న స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# రెండు గ్రామపంచాయతీ నందు ప్రత్యేక గ్రామసభలు




**తూర్పుగోదావరి/సీతానగరం/ ఏప్రియల్ 16/జనసముద్రం న్యూస్ :**
మండలంలోని చీపురుపల్లి, రాపాక గ్రామపంచాయతీల నందు ప్రత్యేకాధికారి డిప్యూటీ తాసిల్దార్ సునీత ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు.
ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ గ్రామంలో పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్కాలర్షిప్ అందించిన -ప్రముఖ పారిశ్రామిక వేత్త కోగంటి సత్యం



**విజయవాడ : జన సముద్రం ప్రతినిధి సురేష్**
నేటి బాలలే రేపటి పౌరులను.. నేటితరం యువత చదువులో రాణించాలని ప్రముఖపారిశ్రామికవేత్త కోగంటి సత్యనారాయణ అన్నారు. గురువారం కృష్ణలంకలోని ఆయన ఆఫీసులోనే జక్కంపూడి కాలనీకి చెందిన షేక్ ఆలియా పిల్లలకు చదువుల నిమ్మితం రూ. 10 వేల ఆర్థిక సాయాన్ని అందించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదానంతో పాటు విద్యాదానం చేయడం నాకెంతో సంతోషంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి సురేష్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లెలో మరో వ్యక్తి మర్డర్

## వారం రోజుల వ్యవధిలోనే ఇద్దరు దారుణ హత్య



**జనసముద్రం న్యూస్ , మదనపల్లి, ఏప్రిల్ 16:-**
మదనపల్లె మండలం, సీటీఎం వద్ద ఓ వ్యక్తి బుధవారం దారుణ హత్యకు గురయ్యాడు. మృతుడు సీటీఎం దళితవాడకు చెందిన మద్దన్న కొడుకు పలక మురళి (40)గా పోలీసులు గుర్తించారు. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి వెళ్లి మురళి మృతదేహానికి పంచనామా నిర్వహించి, పోస్టు మార్టం కోసం జిల్లా ఆసుపత్రి మార్చురీకి తరలించామని ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు.
కాగా వారం రోజుల వ్యవధిలో మదనపల్లెలో ఇద్దరు వ్యక్తులు దారుణంగా చంప బడ్డారు.

# అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహణ





**అర్ధవీడు, ఏప్రిల్ 16 (జన సముద్రం న్యూస్)**
మార్కాపురం జిల్లా గిద్దలూరు నియోజకవర్గంలోని అర్ధవీడు మండల కేంద్రంలో కోడ్ నెం. 140 అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూపర్వైజర్ డి. రమీజాబీ, పి.వి స్కూల్ హెచ్ఎం శ్రీను నాయక్ హాజరయ్యారు.
ఈ సందర్భంగా సూపర్వైజర్ రమీజాబీ మాట్లాడుతూ, పిల్లల మెదడు అభివృద్ధికి మొదటి మూడు సంవత్సరాలు అత్యంత కీలకమని పేర్కొన్నారు. తల్లి గర్భవతిగా ఉన్నప్పటి నుండి పిల్లలకు మూడు సంవత్సరాల వయస్సు వచ్చేలోపు మెదడు 80 శాతం వరకు అభివృద్ధి చెందుతుందని తెలిపారు. తల్లి–బిడ్డల పరస్పర చర్యలు, ఆటల ద్వారా కథలు, పాఠాలు నేర్పించడం, స్థానికంగా లభ్యమయ్యే వస్తువులతో విద్యాబోధన చేయడం ముఖ్యమన్నారు.
అలాగే జంక్ ఫుడ్, ప్యాకెట్ ఫుడ్, అధిక స్క్రీన్ టైమ్‌ను తగ్గించి, సరైన పోషకాహారం అందించడం ద్వారా పిల్లలలో తలెత్తే అనేక సమస్యలను నివారించవచ్చని వివరించారు.
పి.వి స్కూల్ హెచ్ఎం శ్రీను నాయక్ మాట్లాడుతూ, పిల్లలను పక్కదారి పట్టనీయకుండా తల్లిదండ్రులు క్రమంగా పాఠశాలకు పంపించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో జిలాని బాను, సుబ్బమ్మ, భవాని, కృష్ణవేణి, సునీత తదితరులు, అలాగే పలువురు తల్లులు పాల్గొన్నారు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# 46.5 కోట్ల సి ఎస్ ఆర్ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు.

## సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.



అర్జీలు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.

**నెల్లూరు,(ముత్తుకూరు) ఏప్రిల్ 16, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
గత ఆర్థిక సంవత్సరంలో పరిశ్రమల సిఎస్ఆర్ నిధులు 46.5 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. గురువారం సర్వేపల్లి నియోజకవర్గంలోని వెంకటాచలం మండలం కురి చెర్లపాడు పంచాయతీ పరిధిలో నాలుగు ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు ఆయిల్ కంపెనీ ఆధ్వర్యంలో క్రీడా సామాగ్రి పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. గిరిజన కాలనీ చిన్నారులు అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే విధంగా సచివాలయ ఉద్యోగులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. చదువుపై చైతన్యం కలిగించాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా కూటమి ప్రభుత్వ పరిపాలనలో 3000 వేలుమంది గిరిజనులకు నూతన ఆధార్ కార్డులు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీ కాలనీలో 143 అంగన్వాడి కేంద్రాలకు ఆయిల్ కంపెనీ ద్వారా వంట సామాగ్రి వస్తువులు తోపాటు మౌలిక సదుపాయాల సామాగ్రిని అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ ఆదివాసీ పార్టీకి మద్దేటి అంజిరెడ్డికి ఎటువంటి సంబంధం లేదు:రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు



**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ తేది 16**
అల్లూరి జిల్లా పాడేరు భారత్ ఆదివాసీ పార్టీకి మద్దేటి అంజిరెడ్డికి ఎటువంటి సంబంధం లేదని భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు తెలిపారు.వివరాల్లోకి వెళితే మద్దేటి అంజిరెడ్డి భారత్ ఆదివాసీ పార్టీ రంపచోడవరం నియోజకవర్గం ఇన్ చార్జ్ అని, పోలవరం జిల్లా ఇన్ చార్జ్ అని ప్రకటనలు చేసుకోవడం భారత్ ఆదివాసీ పార్టీ తీవ్రంగా పరిగణించింది. భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర కమిటీ రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి కూడా ఇన్ చార్జ్ లను నియమించలేదు,అలాగే కొత్తగా ఏర్పడిన పోలవరం జిల్లా ఇన్ చార్జ్ ని కూడా నియమించలేదు,కానీ అంజిరెడ్డి తనకు తానుగా ఇన్ చార్ట్ గా ప్రకటన చేసుకోవడం పార్టీ గమనించి పలుమార్లు హెచ్చరించిన వినకుండా అదే పరంపర కొనసాగించడం పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.గతంలో పార్టీని మోసం చేసినప్పుడే హెచ్చరించడం జరిగింది, కానీ తన బుద్ధిని మార్చుకోకుండా యదావిధిగా వ్యవహరిస్తున్నాడు.ఇక పైనా పార్టీ రంపచోడవరం నియోజకవర్గం ఇన్ చార్జ్ అని కానీ , పోలవరం జిల్లా ఇన్ చార్జ్ అని కానీ ప్రకటన చేసినా, పార్టీ పేరుతో ఎటువంటి వసూళ్లకు పాల్పాడినా అంజిరెడ్డి పైనా పార్టీ పోలీస్ కేసు పెట్టవలసి వస్తుందని తీవ్రంగా హెచ్చరించారు.

# సంచలనం సృష్టించిన ఎర్రగొండపాలెం రీనా ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు



**ఎర్రగొండపాలెం, ఏప్రిల్ 16 (జన సముద్రం న్యూస్):**
ఎర్రగొండపాలెంలోని రీనా ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు తమ ప్రతిభతో సంచలనం సృష్టించారు.
ఇటీవలి ఫలితాల్లో మొదటి మరియు రెండవ సంవత్సరం విద్యార్థులు అధిక మార్కులు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకువచ్చారు.

**మొదటి సంవత్సరం విద్యార్థుల ఫలితాలు:**
సి హెచ్ మహబూ సుబ్బాని 468 మార్కులతో అగ్రస్థానంలో నిలిచారు. కె. వెంకట శ్రీలక్ష్మి 464, బి. ఎల్లప్ప 458, కె. సుభాషిని 451, ఎ. దివ్యశ్రీ 442 మార్కులు సాధించారు. అలాగే ఎ. రజేష్ 396, కె. లక్ష్మి పావని 391, ఎమ్. బాను ప్రియ బై 380, ఎమ్. శ్యాం కుమార్ నాక్ 374, టీ. కరణ్ బాబు 368, బి. నాగ వెంకటేశ్వర్లు 343 మార్కులు సాధించారు.

**రెండవ సంవత్సరం విద్యార్థుల ఫలితాలు:**
జె. అనిల్ కుమార్ 913 మార్కులతో మొదటి స్థానంలో నిలిచారు. పి. అక్కి రాజు మరియు ఓ. స్వప్న తలా 839 మార్కులు సాధించారు. ఆర్. అంజలి బై 838, ఎమ్. శివ నాగ జ్యోతి 817, ఎమ్. అఖిల 775 మార్కులు సాధించారు. ఎస్ డి. కరిమ్బుషా 761, సి హెచ్. నవీన్ 759, కె. వసంతా బై 744, కె. తిమ్మరాజు 717, పి. వెంకట కొటమ్మా 708, కె. అనుష 707 మార్కులు సాధించారు.
విద్యార్థుల ఈ విజయానికి కళాశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పైతర చెక్ డాం వద్ద.

## – గంగమ్మ తల్లికి ఘనంగా పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**మెదక్ జిల్లా, ప్రతినిధి, ఏప్రిల్ 16( జన సముద్రం న్యూస్ ):-**
చివరి దశ ఉన్న పంటలను దృష్టిలో పెట్టుకొని వాటిని కాపాడ్డానికి శ్రమించి ఇట్టి నీళ్లు ఇప్పించడానికి ముఖ్యకారకులు నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి గారికి సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి సంబంధిత శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి, జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామికి, ముఖ్యమంత్రి, ప్రత్యేక సలహాదారులు వెశీ నరేందర్ రెడ్డి గారికి కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల మల్లేశం గౌడ్ ప్రత్యేక హృదయపూర్వక ధన్యవాదాలు తెలపడం జరిగింది.
ఈ కార్యక్రమంలో కొల్చారం మండల ఎక్స్ వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యేలు గారి శ్రీనివాస్ రెడ్డి, రంగంపేట మాజీ సర్పంచ్ బండి సుజాత రమేష్, తుక్కాపూర్ మాజీ సర్పంచ్ శివప్ప గారి శ్రీశైలం, పైతర గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూమేష్, మండల బీసీ సెల్ అధ్యక్షులు బండి మల్లేశం, రంగంపేట గ్రామ శాఖ అధ్యక్షులు గొండ కృష్ణ, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అల్లి చందు, ఉపాధ్యక్షులు చిలక ప్రభాకర్, సీనియర్ నాయకులు యాదవ రెడ్డి, పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ దుర్గేష్ గౌడ్, సంగాయపేట గ్రామ శాఖ అధ్యక్షులు ఆగం గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ రామకృష్ణయ్య, ఉపేందర్ గౌడ్, రంగంపేట పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ ఏర్పుల రమేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు దుర్గయ్య , పైతర కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ నాయకులు మిద్దె లక్ష్మీనారాయణ, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కృషి వల్లే సింగూర్ నీరు విడుదల.. పైతర సర్పంచ్ రవితేజ రెడ్డి.



**కొల్చారం, ఏప్రిల్ 16( జనసముద్రం న్యూస్):-**
సింగూరు జలాలు మంజీరా నది గుండా ప్రవహిస్తూ పొలాలకు ప్రాణం పోస్తున్న వేళ, కొల్చారం మండలం పైతర గ్రామం వద్ద రైతన్నలు ఆ జలసిరిని ఆహ్వానిస్తున్న దృశ్యం నిజంగా కళ్లు చెమర్చేలా ఉంది. సాక్షాత్తు ఆ గంగమ్మే తమ పొలాల్లోకి అమృతంలా వచ్చిందని భావించి, పైతర గ్రామ సర్పంచ్ రవితేజ, గ్రామ రైతన్నలు, గ్రామ ప్రజలు యువకులు ఆ నీటిని నెత్తిన చల్లుకోవడం మన సంస్కృతికి, వ్యవసాయంపై మనకున్న భక్తికి నిదర్శనం. ఈ సందర్భంగా పైతర గ్రామ సర్పంచ్ యాబన్నగారి రవితేజ రెడ్డి మాట్లాడుతూ నర్సాపూర్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఫలితంగానే సింగూరు నీరు విడుదల కావడం జరిగిందని సర్పంచ్ రవితేజ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆరట్ల సుధాకర్ మాజీ సర్పంచ్ వెల్మకన్య ఎల్లేశం మాజీ ఎంపిటిసి అరట్ల ఆదం వార్డు మెంబర్ కంటే పోచయ్య పైతర గ్రామానికి చెందిన, రైతులు యువకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నుంచి ప్రజల ప్రాణాలను కాపాడడమే లక్ష్యంగా




- రోడ్డు ప్రమాదాల నివారణా చర్యలను సత్వరమే చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులకు సూచించారు.

**నెల్లూరు, ఏప్రిల్ 16 జనసముద్రం జిల్లాప్రతినిధి**
నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో రోడ్డు భద్రత కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఎస్పీ డాక్టర్ అజిత వేజండ్ల నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను అరికట్టడం, ప్రజలకు ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కల్పించేందుకు ప్రత్యేక దృష్టిపెట్టాలని కమిటీలోని అధికారులకు సూచించారు. రాంగ్ రూట్ లో వచ్చే ప్రయాణికులపై కఠిన చర్యలు తీసుకొని, వాహనాలను సీజ్ చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. గత సమావేశంలో చర్చించిన విధంగా జిల్లాలో తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో ఎన్‌హెచ్ అధికారులు చాలావరకు నివారణ చర్యలు చేపట్టారని అభినందించారు.
ఇంకా అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు, రేడియం పెయింటింగ్ వేయాలని సూచించారు. నెల్లూరు–కృష్ణపట్నం రోడ్డు మార్గంలో స్పీడ్ బ్రేకర్లు, పనులు వేగంగా పూర్తి చేయాలి అన్నారు. అన్ని మార్గాల్లో కూడా విద్యుత్ లైట్లు పనిచేసేలా చర్యలు తీసుకోవాలనిమున్సిపల్ కమిషనర్ కు సూచించారు. నెల్లూరు ఆర్టీసీ బస్టాండు వద్ద లోపలికి వెళ్లేటప్పుడు, బయటకు వచ్చేటప్పుడు బస్సులు నిలపకుండా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.
జాతీయ రహదారిపై వాహనాలు నిలపకుండా కృష్ణపట్నం పోర్టు రోడ్డు వద్ద ప్రస్తుతానికి వాహనాలు నిలుపుకోవాలని, త్వరలోనే ప్రభుత్వ భూమిని గుర్తించి వాహనాలు నిలిపేందుకు ఏర్పాటు చేస్తామని కలెక్టర్ చెప్పారు. నెల్లూరు నగర పరిధిలోని మద్రాసు బస్టాండు, ఆర్టీసీ, ఆత్మకూరు బస్టాండ్, స్టోన్‌హౌస్‌పేట ప్రధాన కూడళ్ల వద్ద రోడ్డు మార్జిన్ ఆక్రమణలు లేకుండా వీధివ్యాపారులు ఎక్కువ సమయం ఉండకుండా ట్రాఫిక్ నివారణకు మున్సిపల్‌కార్పొరేషన్,ట్రాఫిక్‌పోలీసులుసంయుక్తంగా పరిశీలించి చర్యలు చేపట్టాలని సూచించారు.
జిల్లాలో గత మూడు నెలలుగా జరిగిన ప్రమాదాల తీరుతెన్నులు, నివారణకు చేపట్టాల్సిన చర్యలపై అధ్యయనం చేసి చాలా వివరంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన ఎస్పీ అజిత వేజెండ్ల, పోలీసు అధికారులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. గత మూడు నెలలుగా 98 రోడ్డు ప్రమాదాలు జరిగాయని,ఈప్రమాదాలను పూర్తిగా అరికట్టేందుకు జిల్లా యంత్రాంగం సహకారంతో చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ వివరించారు.
ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, ఎఎస్పీలు దీక్ష, సౌజన్య, మున్సిపల్ కమిషనర్ నందన్, ఆర్టీవో మదాని,ఎన్‌హెచ్ఎ పిడి ఎంకె చౌదరి, పోలీసుశాఖ అధికారులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల హక్కుల కోసం పిఆర్టియు ధర్నా పిలుపు పాడేరు, విజయవాడలో నిరసనలు.



**జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్.ఏప్రిల్ తేది 16**
ఉపాధ్యాయ ఉద్యోగుల పక్షపాతి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పిఆర్టియు ఆధ్వర్యంలో ఈనెల 21వ తేదీన జిల్లా కేంద్రం పాడేరులో, 25వ తేదీన విజయవాడలో భారీ ధర్నా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు.
ఈ నేపథ్యంలో కొయ్యూరు మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించి,ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహిస్తూ ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా పిఆర్టియు అధ్యక్షులు మరియు ఏపీ జేఏసీ జిల్లా కార్యదర్శి యు.వి. గిరి విజ్ఞప్తి చేశారు. మధ్యాహ్న భోజనం అనంతరం పాఠశాలల్లో సమావేశాలు ఏర్పాటు చేస ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా పలు కీలక డిమాండ్లు ఉంచారు. ముఖ్యంగా సిపిఎస్ రద్దు చేయాలని, పిఆర్సి కమిటీ ఏర్పాటు చేసి 30% ఐఆర్ ప్రకటించాలని, పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. అలాగే గిరిజన సంక్షేమ శాఖ మరియు కేజీబీవీ పాఠశాలల్లో ట్యూటర్లను,పర్మినెంట్ హెచ్‌డబ్ల్యూఓలను నియమించాలని, ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలు చేయాలని, ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.
ఈ డిమాండ్ల సాధనకై నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమంలో అల్లూరి జిల్లా గిరిజన సంక్షేమ, కేజీబీవీమరియుఇతరపాఠశాలలఉపాధ్యాయులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.
పత్రికాప్రకటన ద్వారా ఉపాధ్యాయులకు కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కొయ్యూరు మండల ప్రధాన కార్యదర్శి గోరా పంతులు బాబు, జిల్లా నాయకులు దేవిరెడ్డి నారాయణ, మల్లేశ్వరరావు, వెంకటరమణ, సత్యనారాయణ, బ్రహ్మం, చింతామణి, వాసంతి, అనురాధ, రమణి, దేవుడమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో వ్యవసాయ విద్యుత్ సర్వీసులకు ప్రాధాన్యం

- 2024-25 ఆర్థిక సంవత్సరంలో 966 వ్యవసాయ సర్వీసుల మంజూరు
- 2025-26 ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో 5897 సర్వీసుల విడుదల
- రైతుల పట్ల ప్రభుత్వ నిబద్ధత విద్యుత్ శాఖ మంత్రి సూచనలు
- రైతుల సమస్యలపై తక్షణ చర్యలు APSPDCL సీఎండీ ఆదేశాలు
- పెండింగ్ సర్వీసులు త్వరలో పూర్తి
- RDSS పథకం ద్వారా ప్రత్యేక వ్యవసాయ ఫీడర్లు
- PM`KUSUM ద్వారా 24,000 వేల వ్యవసాయ పంపుసెంట్లు కు సోలార్ విద్యుత్



**నెల్లూరు, ఏప్రిల్ 16, జనసముద్రం జిల్లాప్రతినిధి**
నెల్లూరు జిల్లా విద్యుత్ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కే. రాఘవేంద్రం జిల్లాలో వ్యవసాయ విద్యుత్ సర్వీసుల ప్రగతి పై జనసముద్రం జిల్లా ప్రతినిధితో గురువారం వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ విద్యుత్ సర్వీసులకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు.
2024–25 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో మొత్తం 966 వ్యవసాయ విద్యుత్ సర్వీసులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.కావలి డివిజన్‌లో 170, ఆత్మకూరు డివిజన్‌లో 213, నెల్లూరు రూరల్ డివిజన్‌లో 325, కోవూరు డివిజన్‌లో 76, గూడూరు డివిజన్‌లో 182 సర్వీసులు అందించబడ్డాయని వివరించారు.
ఇక 2025–26 ఆర్థిక సంవత్సరంలో గణనీయంగా 5897 వ్యవసాయ విద్యుత్ సర్వీసులు విడుదల చేయడం ఒక విశేషమైన సాధనగా పేర్కొన్నారు. కావలి డివిజన్‌లో 570, ఆత్మకూరు డివిజన్‌లో 3160, నెల్లూరు రూరల్ డివిజన్‌లో 1297, కోవూరు డివిజన్‌లో 308, గూడూరు డివిజన్‌లో 562 సర్వీసులు అందించబడ్డాయని వివరించారు.
2025–26 ఆర్థిక సంవత్సరంలో ఈ స్థాయిలో వ్యవసాయ విద్యుత్ సర్వీసులను విడుదల చేయడం నిజంగా ఒక గొప్ప శుభ పరిణామమని తెలిపారు
ఈ సందర్భంగా చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ కి నెల్లూరు జిల్లా రైతులు రుణపడి ఉంటారని ఆయన పేర్కొన్నారు. ఇంత భారీ స్థాయిలో సర్వీసులు విడుదల చేయడం ఇప్పటివరకు ఎప్పుడూ జరగలేదని, సూపరింటెండింగ్ ఇంజనీర్‌గా ఇది తనకు గర్వకారణమని తెలిపారు.
ప్రభుత్వం అందిస్తున్న సహకారం ఎప్పటికప్పుడు లభిస్తోందని, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రతి సమావేశంలో “మనది రైతు ప్రభుత్వం, ప్రతి రైతుకు మేలు చేయాలి” అని పదేపదే సూచనలు ఇస్తూ, విద్యుత్ సంస్థకు మంచి పేరు రావాలని, రైతులను ఎవరూ ఇబ్బంది పెట్టకూడదని స్పష్టంగా ఆదేశిస్తున్నారని తెలిపారు.
అలాగే ఏపీ ఎస్పీడీసీఎల్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ లోతేటి శివశంకర్, ఐఏఎస్ ప్రతి సమావేశంలో రైతుల పట్ల ప్రత్యేక గౌరవం చూపాలని,రైతులను ఎవరైనా ఇబ్బంది పెట్టినట్లయితే వెంటనే చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ, రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు ఇప్పటికే పలు మార్లు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.
ఇక జిల్లాలో దాదాపు 1000 వ్యవసాయ విద్యుత్ సర్వీసులకు సంబంధించి రైతులు దరఖాస్తు చేసుకోగా, వాటికి ఎస్టిమేట్‌లు తయారు చేసి డిమాండ్ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. కావలి డివిజన్‌లో 135, ఆత్మకూరు డివిజన్‌లో 474, నెల్లూరు రూరల్ డివిజన్‌లో 268, కోవూరు డివిజన్‌లో 64, గూడూరు డివిజన్‌లో 69 సర్వీసులు ప్రాసెస్‌లో ఉన్నాయని, అవి కూడా అతి త్వరలోనే విడుదల చేయబడతాయని తెలిపారు.
రైతులకు ఏదైనా సమస్య ఎదురైతే నేరుగా తమను సంప్రదించవచ్చని, ఎవరైనా ఇబ్బంది పెడితే నిర్భయంగా తెలియజేయాలని గౌరవ సీఎండీ గారు సూచించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ విద్యుత్ సర్వీసులపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించినట్లు తెలియజేశారు.
జిల్లాలోRDSSపనులువేగవంతంగాకొనసాగుతున్నాయని జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ తెలిపారు. ఈ పథకం రైతులకు ఎంతో మేలు చేసే వరంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. గతంలో విద్యుత్ ఫీడర్లు మిక్స్‌గా ఉండి గృహ, పరిశ్రమలు మరియు వ్యవసాయ అవసరాలకు ఒకే ఫీడర్ ద్వారా విద్యుత్ సరఫరా జరుగుతుండేది.
అయితే ప్రస్తుతం RDSS పథకం కింద మిక్స్ ఫీడర్లను వేరు చేసి, వ్యవసాయానికి ప్రత్యేక ఫీడర్లు ఏర్పాటు చేయడం జరుగుతోందని తెలిపారు. దీని ద్వారా గృహ మరియు పరిశ్రమల విద్యుత్ సరఫరాకు సంబంధం లేకుండా వ్యవసాయానికి నిరంతరంగా, నాణ్యమైన విద్యుత్ అందించడమే ఈ పథకం ప్రధాన లక్ష్యమని వివరించారు.
ఈ మార్పుతో రైతులు మెరుగైన విద్యుత్ సరఫరా పొందుతూ, వ్యవసాయ కార్యకలాపాలను సులభంగా నిర్వహించగలుగుతారని తెలిపారు.
PM`KUSUM పథకం కింద జిల్లాలో 437 ఎకరాల భూమిని సేకరించి సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేపడుతున్నట్లు జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా జిల్లాలోని వ్యవసాయ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు.
ఈ 437 ఎకరాల ద్వారా ఉత్పత్తి అయ్యే సోలార్ విద్యుత్‌ను సుమారు 24,000 వ్యవసాయ పంపు సెట్లకు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఇప్పటికే భూమి సేకరణ ప్రక్రియ పూర్తి దశకు చేరుకుందని, త్వరలోనేఈ ప్రాజెక్టులకు భూమిపూజ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.
ఈ పథకం రైతులకు ఒక గొప్ప అవకాశంగా మారి, భవిష్యత్తులో స్థిరమైన మరియు నాణ్యమైన విద్యుత్ సరఫరాకు దోహదపడుతుందని తెలిపారు.
జిల్లాలో వ్యవసాయ విద్యుత్ సర్వీసులు వేగంగా మంజూరు చేస్తున్నందుకు పలువురు రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

# అక్షర సేద్యంలో అగ్రగామిగా మెరిసిన ఆణిముత్యాలు.

-కుందుర్పి కేజీబీవీ విద్యార్థినీలు: జిల్లా టాపర్‌గా నిలిచిన సామాన్య కుటుంబ పిల్లలు.
-కుందుర్పి కేజీబీవీ విద్యార్థినీ కొలిమిపాళ్యం త్రిష,నవ్యలు.
-గ్రామీణ ప్రాంత విద్యార్థులు గొప్ప ఘనత సాధించారు.
-కేజీబీవీ ఉపాధ్యాయునుల ప్రోత్సాహంతో..
-72% సెకండ్ ఇయర్, 98 % ఫస్ట్ ఇయర్ తో సత్తా చాటిన విద్యార్థినీలు.
-కృషి ఉంటే మనుషులు రుషులవుతారు.
-పట్టుదల ఉంటే పేదరికాన్ని జయించి విజేతలవుతారు.!.




**కుందుర్పి, ఏప్రిల్ 16, జన సముద్రం న్యూస్ :**
ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలు గురువారం విడుదలైన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే అక్షర సేద్యంలో కుందుర్పి కేజీబీవీ విద్యార్థులు జిల్లాకే అగ్రగామిగా మెరిసిన ఆణిముత్యాలు నిలిసి ఆ ఇద్దరు విద్యార్థులు ప్రతిభలో చక్కని ప్రతిభ చాటారు. తద్వారా కుందుర్పి మండల కేజీబీవీ విద్యాలయంలో విద్యను కొనసాగించిన గ్రామీణ ప్రాంతపు కొలిముపాలెం గ్రామ త్రిష నవ్యాలు ఉత్తీర్ణతలో జిల్లా టాపర్గా నిలిచి ఈటో విద్యాలయానికి అటు తల్లిదండ్రులకు ఇటు పాఠశాల ఉపాధ్యాయులకు పేరు ప్రతిష్టలు తీసుకొచ్చారు. గ్రామీణ ప్రాంత విద్యా కుసుమాలు జిల్లా స్థాయిలో ఉత్తీర్ణత సాధించడం గొప్ప విశేషం. కేజీబీవీ ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో 72 శాతం సెకండియర్ లో 98 శాతం ఫస్టియర్ లో సత్తా చాటారు ఆ విద్యార్థినులు ఇద్దరు. ఏది ఏమైనా విద్యార్థులు లో కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు పట్టుదల ఉంటే పేదరికంని జయించి విజేతలు నిలుస్తారు అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆ కోవకు చెందిన వారే కొలిమిపాలెం గ్రామీణ ప్రాంతవాసులు త్రిష ,నవ్యాలే విద్యార్థినిలే తార్కానంగా చెప్పవచ్చు. సమాజంలో నేటి తరం బాలికలు అన్ని రంగాల్లోనూ దూసుకుపోతున్నారు. చదువులో మేమేం తక్కువ కాదంటూ కేజీబీవీ పాఠశాల విద్యార్థినులు ఇంటర్ ఫలితాల్లో తమ మార్కులతో రికార్డులు సృష్టించారు.

**జిల్లా స్థాయిలో మెరిసిన విద్యార్థినీలు త్రిష ,నవ్యలి :**
మండలంలోని కొలిమిపాళ్యం గ్రామానికి చెందిన ఈరప్ప వారి కుమార్తె త్రిష, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో ఇదే గ్రామానికి చెందిన గోవజ్జన వారి నవ్య ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో టాపర్‌గా నిలిచి అందరి దృష్టిని ఆకర్షించింది. గ్రామీణ ప్రాంతంలో, సామాన్య కుటుంబంలో పుట్టిన, తన అకుంఠిత దీక్షతో ఈ ఘనత సాధించింది.

**విజయ పరంపర :**
ఒక్క త్రిష నవ్య మాత్రమే కాకుండా, కేజీబీవీ పాఠశాల విద్యార్థినులు సమిష్టిగా రాణించారు. 72% శాతం పైగా ఇంటర్ సెకండ్ ఇయర్ 98% తో ఇంటర్ ఫస్ట్ ఇయర్ మార్కులతో అత్యధిక శాతం మంది విద్యార్థినులు ఉత్తీర్ణత సాధించడం గమనార్హం. ద్వితీయ సంవత్సరం త్రిష,1000మార్కులుకు902 మార్కులుతో కళాశాలలో ప్రథమ స్థానంలో నిలిచారు. 500మార్కులుకు 473మార్కులును జి,నవ్య ఉత్తీర్ణత సాధించినారు. పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది. ప్రతిభ ప్రోత్సాహం ఉంటే ఎక్కడైనా ప్రకాశిస్తుంది.
కేజీబీవీ ఉపాధ్యాయ బృందానికి

**ప్రశంసల జల్లు :**
పేదరికానికి ప్రతిభ అడ్డుకాదని నిరూపించిన త్రిషను, నవ్య చూసి కొలిమిపాళ్యం గ్రామస్తులు గర్వపడుతున్నారు.
విద్యార్థినులను తీర్చిదిద్దిన కేజీబీవీ ఉపాధ్యాయ బృందానికి, తల్లిదండ్రులకు అభినందనలు, హర్షాలు వ్యక్తం చేసేలా వెల్లువెత్తుతున్నాయి.
కష్టపడే తత్వం ఉంటే ఆకాశమే హద్దు అని ఈ విద్యార్థినులు నిరూపించారు. ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ జిల్లా టాపర్ త్రిషకు మరియు మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థినులందరికీ ప్రత్యేక అభినందనలు.

# పెండింగ్‌లో ఉన్న అటవీ, అసైన్డ్ భూముల సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు చేపట్టాలి - జిల్లా కలెక్టర్ అంకిత్ .

**జనసముద్రం న్యూస్**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**
గురువారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్‌తో కలిసి అసైన్డ్ భూముల అంశంపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అసైన్డ్ భూములకు సంబంధించిన వివిధ సమస్యలను సమగ్రంగా పరిశీలించి, వేగవంతంగా పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.అసైన్డ్ భూములపై అక్రమ ఆక్రమణలను కఠినంగా అరికట్టాలని, ఎక్కడైనా అక్రమాలు గుర్తించిన వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూముల రికార్డులను సక్రమంగా నవీకరించి, పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు .సర్వే నెంబర్ వారీగా



ప్రభుత్వ, అటవీ, అసైన్డ్ భూముల పూర్తి వివరాలను సేకరించి సమగ్ర నివేదికలను తక్షణమే అందజేయాలని సూచించారు.
భూముల ప్రస్తుత స్థితి, ఎదురవుతున్న సమస్యలు, ఆక్రమణల వివరాలు వంటి అంశాలను స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు.ఆక్రమణకు గురైన భూములపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో మరే ఇతర ప్రభుత్వ భూమి కూడా ఆక్రమణకు గురికాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.
దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అటవీ భూములు, అసైన్డ్ భూములకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.
అసైన్డ్ భూములకు సంబంధించిన అన్ని అంశాలలో నిర్లక్ష్యం లేకుండా, సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట,అదనపు కలెక్టర్ వేణుగోపాల్ రెవెన్యూ శాఖ అధికారులు, అటవీ శాఖ అధికారులు మరియు సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.




**జనసముద్రం న్యూస్**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**
మణుగూరు మండలం ఆదర్శ్ నగర్ ప్రాంతంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం కింద నిర్మించిన గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా లబ్ధిదారు కల్లూరి పద్మ ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేసి, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలు పేద ప్రజల గృహ కలను నెరవేర్చడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో అధికారులు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ , ఏఈ సంతోష్ , ఏఈ పావని , మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ , టౌన్ అధ్యక్షులు శివ సైదులు , మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా , మండల అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య , సమితి సింగారం ఉపసర్పంచ్ గాండ్ల సురేష్ , మాజీ సర్పంచ్ దొబ్బల వెంకటప్పయ్య , ఐఎన్టీయూసీ రాష్ట్ర నాయకులు సామా శ్రీనివాస రెడ్డి , గణేష్ రెడ్డి , రామ్ రెడ్డి , బానోత్ లక్ష్మణ్ , కురం రవి , తిరుమలేష్ , వేముల స్వరూప , గోగినేని వరలక్ష్మి , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల రహదారిడ వరి పొలాల్లోకి దూసుకెళ్లిన ఇసుక లారీ... మొండికుంటబిజీ కొత్తూరు మార్గంలో ప్రమాదాల ముప్పు పెరుగుతోంది.

**జనసముద్రం న్యూస్**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**
మొండికుంటబిజీ కొత్తూరు గ్రామాల మధ్య గల ప్రధాన రహదారి పూర్తిగా అధ్వానంగా మారి వాహనదారులకు ప్రాణాపాయంగా మారింది. హైదరాబాదు నుంచి మణుగూరు ప్రాంతంలోని ఇసుక ర్యాంపులకు వెళ్లే భారీ వాహనాలు, ముఖ్యంగా ఇసుక లారీలు, బొగ్గు లారీలు అధికంగా రాకపోకలు సాగించడం వల్ల రహదారి పూర్తిగా దెబ్బతిన్నది. ఎదురుగా వస్తున్న కారును తప్పించబోయే క్రమంలో ఒక ఇసుక లారీ అదుపు తప్పి సువ్వలమూరి సమీపంలో వరి పొలాల్లోకి దూసుకెళ్లింది. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. అయితే ఈ సంఘటన రహదారి దుస్థితిని మరోసారి వెలుగులోకి తీసుకువచ్చింది.

**. రహదారి పరిస్థితి దారుణం...**
మొండికుంట నుంచి అశ్వాపురం వరకు రహదారి గుంతలతో నిండిపోయి ఎత్తుపల్లాలు ఏర్పడి ప్రమాదాలకు కేంద్రంగా మారింది. ఓవర్‌లోడ్



రోడ్డు అధ్వానంగా ఉండడంతో అదుపుతప్పి వరి పొలాల్లోకి దూసుకు వెళ్లిన ఇసుక లారీ

వాహనాల నిరంతర రాకపోకలతో రోడ్డు పూర్తిగా కుంగిపోయి ప్రయాణానికి అనర్హంగా మారింది. వాహనాలు ఎదురెదురుగా వచ్చినప్పుడు డ్రైవర్లు ఎటు వెళ్లాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది.

**యాక్సిడెంట్ జోన్‌గా మారిన ప్రాంతం...**
ఈమార్గంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఈ రహదారి మరింత ప్రమాదకరంగా మారుతోందని వాహనదారులు చెబుతున్నారు.

**ప్రజల డిమాండ్:**
ఈ రహదారిని వెంటనే మరమ్మతు చేయడంతో పాటు కొత్త రహదారి నిర్మించాలని ప్రజలు, వాహనదారులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఆర్ & బి శాఖ అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**ఎమ్మెల్యే, ప్రభుత్వానికి విజ్ఞప్తి..**
ప్రజల రోడ్డు భద్రత అవసరాలను దృష్టిలో ఉంచుకుని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేసి మొండికుంట నుంచి అశ్వాపురం వరకు నూతన రహదారి నిర్మించాలని డిమాండ్ చేస్తున్నారు.
ప్రాణనష్టం జరగక ముందే అధికారులు కళ్లు తెరిచి చర్యలు తీసుకుని, ప్రమాదాలకు నిలయంగా మారిన ఈ రహదారిని శాశ్వతంగా పరిష్కరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# పీఎం విశ్వకర్మ యోజన పనిముట్లు పంపిణీ



**జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 16: డిండి :-**
నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలో ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పనిముట్ల పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీజేపీ దేవరకొండ నియోజకవర్గ కన్వీనర్ ఏటీ కృష్ణ.బీజేపీ మండల అధ్యక్షులు సింకారు సైదాజీ మాట్లాడుతూ ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన అనేది చేతివృత్తుల వారు మరియు కళాకారులకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఒక గొప్ప పథకం అని తెలిపారు.ఈ పథకం కింద వడ్రంగి, కమ్మరి,స్వర్ణకారులు (బంగారు పనివారు),కుమ్మరి,శిల్పి, చర్మకారుడు,తాపీ మేస్త్రీ,బుట్టలు/చేటలు అల్లేవారు,బొమ్మలు చేసేవారు,క్షురకులు(మంగలి), పూలమాలలు కట్టేవారు, చాకలి,దర్జీ (టైలర్),చేపల వలలు తయారు చేసేవారు వంటి 18 రకాల సంప్రదాయ వృత్తుల వారు అర్హులు అని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ చిరు వ్యాపారుల కోసం ప్రవేశపెట్టిన ఒక గొప్ప పథకం అని కొనియాడారు.ఈ పథకాన్ని వినియోగించుకొని అందరూ ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకానికి అప్లై చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఏటి రాధిక,బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు వావిళ్ళ అంజి యాదవ్,నల్లగంతుల వెంకటయ్య,పున్న దినేష్.మాదమోని అమృత్,సాయి గౌడ్,గాయాల రాఘవేందర్,ఎదురు భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.వివిధ గ్రామాలకు చెందిన 10 మంది లబ్ధిదారులకు అందించడం జరిగింది.

# సర్పంచ్ రవి చొరవతో వెలిగిన ఆటోమేటిక్ హైమాస్ట్ లైట్లు




**జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 16: డిండి :-**
నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని హైదరాబాద్-శ్రీశైలం 765 జాతీయ రహదారిలోని పోలీస్ స్టేషన్ చౌరస్తా వద్ద గత కొన్ని సంవత్సరాలుగా వెలగకుండా ఉన్న ఐమాక్స్ లైట్లను హైవే అధికారులతో సర్పంచ్ నల్లగంతుల రవి మాట్లాడి గురువారం బాగుచేయించడం జరిగింది.ఈ సందర్భంగా రవి నిత్యం ఆపరేటర్ తో పని లేకుండా,పగటి పూట వెలగకుండా ఉండేందుకు ఆటోమెటిక్ పరికరాన్ని బిగింపు చేయించినట్లు సర్పంచ్ తెలిపారు.
పట్టణంలోని జాతీయ రహదారిలో ఇరువైపుల గల డ్రైనేజీ మెయిన్ హోల్స్ డ్యామేజ్ అయి దుర్వాసనతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఇటీవల హైవే అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. త్వరలోనే డ్రైనేజీ పైకప్పులు మరమ్మతులు పూర్తి చేస్తామని హైవే అధికారులు తెలిపారని అన్నారు.డిండి గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడానికి తన వంతు బాధ్యతగా ఎల్లప్పుడూ శ్రమిస్తానని సర్పంచ్ రవి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లట్టుపల్లి శివ,వార్డు సభ్యులు గుర్రం సురేష్, కూతటి మహేష్, సంబంధిత టెక్నీషియన్లు పాల్గొన్నారు.

# మహాదేవపురంలో త్రాగునీటి సమస్యకు పరిష్కారం చూపిన ఎమ్మెల్యే

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**ఏప్రిల్ 16 ద్వారకాతిరుమల ప్రతినిధి.**




ద్వారకాతిరుమల మండలం గుణ్ణంపల్లి గ్రామపంచాయతీ మహాదేవపురం బీసీ కాలనీ నందు నూతన త్రాగునీటి బోరుకు రూ. 16 లక్షలు విలువ గల రెండు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటుచేసి త్రాగునీటి సమస్య తీర్చిన గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు ఇటీవల ఎమ్మెల్యే కి మహాదేవపురం బీసీ కాలనీ ప్రజలు, ఆ గ్రామపంచాయతీ నాయకుల ద్వారా, నూతన బోరు కు విద్యుత్ కనెక్షన్ లేదని, త్రాగునీటికి సమస్యగా ఉందని ఎమ్మెల్యేకి తెలియజేసిన వెంటనే స్పందించి తక్షణమే విద్యుత్ అధికారులతో మాట్లాడి, రెండు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసి, నూతన బోరుకు విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు, ఆయన ఆదేశాల మేరకు,100kv ,63kv సామర్థ్యం కలిగిన, రెండు ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేశారు. విద్యుత్ అధికారులు 20 రోజుల వ్యవధి లోనే బీసీ కాలనీ వాసుల సమస్య తీర్చారు, ఎమ్మెల్యేకి, గ్రామ ప్రజలందరూ ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

# రెడ్డీస్ కళ్యాణ మండపం నిర్మాణానికి శ్రీకారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లకు భూమి పూజ ఆహ్వానం.



**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**
రెడ్డీస్ సంక్షేమ సమాఖ్య మణుగూరు వారి ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ రోడ్డు తోగ్గుడెం, మణుగూరు మండలంలో నిర్మించనున్న రెడ్డీస్ కళ్యాణ మండపం భూమి పూజ కార్యక్రమానికి సంబంధించి ఆహ్వాన పత్రాన్ని పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కి సమాఖ్య పెద్దలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సమాజ అభివృద్ధికి ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. రెడ్డీస్ కళ్యాణ మండపం నిర్మాణం స్థానిక ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రెడ్డీస్ సంక్షేమ సమాఖ్య పెద్దలు, ప్రముఖులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గురు-శిష్య బంధానికి నిదర్శనం గురువును కలిసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు




**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :**
పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తనకు హైస్కూల్‌లో తెలుగు ఉపాధ్యాయుడిగా విద్య నేర్పిన ఎర్రాప్రగడరామమూర్తిఇంటికిగురువారంసందర్శించారు .తన ఇంటికి వచ్చిన శిష్యుడిని రామమూర్తి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు.
అనంతరం గురువు యోగక్షేమాలను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, రానున్న మే 10న నిర్వహించనున్న గురువు రచించిన పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమానికి తప్పకుండా హాజరవుతానని తెలిపారు. చాలా కాలం తర్వాత గురువుని కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమం గురు–శిష్యుల అనుబంధానికి నిదర్శనంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గొడిశాల రామనాథన్ , ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram